epaper.aakshitha.com

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
15th Anniversary

akshithanews | akshithatelugudaily

సంపుటి : 15 సంచిక : 18 | గురువారం 17, అక్టోబర్ 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00




# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన దేవిశ్రీ ప్రసాద్



**హైదరాబాద్ : అక్షిత ప్రతినిధి :**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రముఖ మ్యూ జిక్ డైరెక్టర్ దేవిశ్రీ ప్రసాద్ కలిశారు. బుధవారం జూబ్లీహిల్స్ లోని సీఎం నివాసంలో రేవ ంత్ రెడ్డితో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను దేవిశ్రీప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ నెల 19న హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహిస్తున్న మ్యూజిక్ ఈవెంట్ కు రావాలని ఈ సందర్భంగా సీఎం, డిప్యూటీ సీఎంలను ఆహ్వానించారు.

# పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యం

- స్టెరిలైట్ కంపెనీతో టీ ఫైబర్ ఎంవోయు
- వందలాది మంది యువతకు శిక్షణకు అవకాశం
- మొబైల్ కాంగ్రెస్‌కు హాజరైన మంత్రి శ్రీధర్ బాబు

2లో






# రికార్డు స్థాయిలో ప్రభుత్వం అప్పులు

- రేవంత్ తెచ్చిన అప్పు 10 నెలల్లో రూ.80,500 కోట్లు
- ఇంత అప్పులు తెచ్చి దేనికి ఖర్చు చేశారు?
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్న

2లో



రేవంత్ రెడ్డి గద్దె నెక్కిన రోజు నుంచి పది నెలల్లో రూ.80,500 కోట్ల అప్పు తెచ్చారని, రికార్డు స్థాయిలో అప్పులు తెచ్చి దేనికి ఖర్చు చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ 'ఎక్స్' వేదికగా ప్రశ్నించారు.

# అప్పుల వారసత్వానికి ఆద్యులు ఎవరు?

- మీ హయాంలో అక్షరాలా రూ.7 లక్షల కోట్ల అప్పులు
- మంత్రి కేటీఆర్ ఆరోపణలకు మంత్రి సీతక్క కౌంటర్

2లో



పదేళ్ల పాలనలో లక్షల కోట్ల అప్పులు చేశారు. కాళేశ్వరం, మిషన్ భగీరథ లాంటి ప్రాజెక్టుల పేరుతో అందినకాడికి అప్పులు తీసుకున్నారు. ఈ లెక్కలన్నీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బయటపెట్టింది. అసెంబ్లీ సాక్షిగా అన్ని వివరాలను ప్రజల ముందు ఉంచింది. అధిక అప్పుల వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎలా ఉందో కూడా వివరించింది.



# హైకోర్టులోనూ ఐఏఎస్‌లకు చుక్కెదురు

కేటాయించిన రాష్ట్రాల్లో రిపోర్ట్ చేయాల్సిందే

సొంత రాష్ట్రాల్లోనే రిపోర్ట్ చేయాలి

ఐఏఎస్ అధికారులకు హైకోర్టు ఆదేశాలు జారీ

వార్త 2లో

# బిఆర్ఎస్ పథకాలను రద్దు చేయడమే కాంగ్రెస్ ఘనత

## సిఎం రేవంత్‌పై మాజీమంత్రి హరీష్ రావు వ్యంగ్యాస్త్రాలు

బీఆర్ఎస్ హయాంలో తీసుకు వచ్చిన పథకాలను బంద్ చేయడమే కాంగ్రెస్ పార్టీ తెచ్చిన మార్పు అని వ్యంగ్యంగా మాజీమంత్రి హరీష్ రావు అన్నారు. ఈ మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ నాయకుడు, మాజీ మంత్రి హరీశ్ రావు మరోసారి మండిపడ్డారు.

వార్త 2లో





# జైల్లో నన్ను చంపేందుకు బీజేపీ కుట్ర..

పదేళ్లుగా ఢిల్లీ అభివృద్ధి పనులను బీజేపీ నిలిపివేసింది

కేజ్రీవాల్ సంచలన ఆరోపణలు

వార్త 2లో



# హర్యానా సిఎంగా మరోమారు నాయబ్ సింగ్ సైనీ

- గవర్నర్ దాత్తాత్రేయను కలిసిన,సైనీ అమిత్ షా
- నేడు సైనీ ప్రమాణ స్వీకారానికి బిజెపి నిర్ణయం

వార్త 2లో



# సమ్మక్క సారక్కలను దర్శించుకున్న మంత్రి కొండా సురేఖ

వార్త 2లో

# బిసి కులగణను స్వాగతిస్తున్నాం

## కాంగ్రెస్ మంచి పనులు చేస్తోందన్న కోదండరామ్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**



బీసీ కులగణన పారదర్శకంగా జరిపి, దీని ఆధారంగానే స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు ఖరారు చేయాలని తెలంగాణ జన సమితి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఎమ్మెల్సీ ప్రొ. కోదండరాం కోరారు. నాంపల్లి పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. కులగణనను తాము స్వాగతిస్తున్నామన్నారు. బీఆర్ఎస్ చేసిన సమగ్ర కుటుంబ సర్వే ఎక్కడ పోయిందో తెలియదన్నారు. ప్రజల మధ్య సమగ్ర కుటుంబ సర్వే పెట్టలేదు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ప్రారంభించిన పథకాలు, ప్రాజెక్టులను ఇప్పుడు విమర్శిస్తోంది.. గత ప్రభుత్వం చేసిన అప్పుల వల్ల హాస్టల్ ల అద్దెలు చెల్లించడంలో కాస్త జాప్యం అయింది.

# అప్పులు చేసి ఏం చేశామనా...!

## ఇదిగో లెక్కలు చూసుకోండి

## డిప్యూటి సిఎం కార్యాలయం వివరణ

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రూ.49వేల కోట్లకు పైగా రుణాలు తీసుకోవడంతో పాటు, రూ.56 వేల కోట్లకు పైగా పాత అప్పులు, వడ్డీలు చెల్లించినట్లు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. రూ.80వేల కోట్లకు పైగా అప్పులు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ప్రాజెక్టు అయినా కట్టిందా అంటూ కెటిఆర్ చేసిన ఆరోపణలను డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క తిప్పికొట్టారు. డబ్బులు ఎవరి జేబుల్లోకి వెళ్లాయని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్పులు, వ్యయంపై ఉప ముఖ్యమంత్రి కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. 2023 డిసెంబరు నుంచి 2024 అక్టోబరు 15 వరకు వివరాలు వెల్లడించింది. అక్టోబరు 15 వరకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న రుణాలు మొత్తం రూ.49,618 కోట్లు అని భట్టి విక్రమార్క తెలిపారు. ఇదే సమయంలో పాత అప్పులు, వడ్డీల కోసం రూ.56,440 కోట్లు చెల్లించినట్టు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన మూలధన వ్యయం రూ.21,881 కోట్లని డిప్యూటీ సీఎం చెప్పారు. రుణమాఫీ, రైతు భరోసా, చేయూత, విద్యుత్, బియ్యం, గ్యాస్ రాయతీలు, మహాలక్ష్మి పథకం, గృహ జ్యోతి, స్కాలర్ షిప్‌లు, ఆర్టీసీ, కల్యాణలక్ష్మి పథకాల కోసం రూ.54,346 కోట్లు ఖర్చు చేసినట్లు వివరించారు. ప్రతి నెలా ఒకటో తేదీ నే ఉద్యోగుల జీతాల చెల్లింపులు చేస్తున్నట్లు తెలిపారు.



# దసరా సందర్భంగా పారిశుద్ధ కార్మికులకు చిరుకానుక

## అందజేసిన జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి

**వనస్థలిపురం, అక్షిత ప్రతినిధి**



మన్సూరాబాద్ డివిజన్ లెక్చరర్స్ కాలనీలో జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి మరియు బిజెపి నాయకులు తో కలిసి బుధవారం నాడు జిహెచ్ఎంసి పారిశుద్ధ కార్మికులకు విజయదశమి సందర్భంగా చిరు కానుకలను అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మా ట్లాడుతూ ఉదయం సూర్యుడు అస్తమించక ముందు మన పరిసర ప్రాంతాలన్నీ పరిశుభ్రముగా ఉంచడంలో ప్రతిరోజు ఎలాంటి విపత్తు సమయంలోనైనా ముందుండే వారు పరిశుద్ధ కార్మికులని వారిని అభినందించారు. ప్రతి రోజు పారిశుద్ధ కార్మికులు చేసే సేవకి ప్రతి ఒక్కరు తమ వంతు సహాయ, సహకారాలు అందించాలని కోరుతూ, మనం ఎంత సహాయం చేసినా వారికి తక్కువేనని అన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి జవాన్ శ్రీనివాస్, సూపర్వైజర్స్, కాలనీ వాసులు కొప్పుల శ్రీనివాస్ రెడ్డి, భీమిడి వెంకట్ రెడ్డి, సంతోష్ రెడ్డి, కృష్ణయ్య, రామస్వామి బిజెపి నాయకులు గంట్ల ఎల్లారెడ్డి, మోహన్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, కడారి యాదగిరి యాదవ్, కృష్ణ రెడ్డి, పారంద సాయి, చంద్ర శేఖర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

## – మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు కునూరు సాయికుమార్ గౌడ్

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**



రామన్నపేట మండలం బోగారం గ్రామానికి చెందిన వనం చక్రపాణి అనారోగ్య కారణంతో మృతి చెందిన నిరుపేదరికాన్ని చూసి మానవతా దృక్పథంతో చెల్లిచి పోయి సాహు హృదయంతో స్పందిస్తూ జిల్లా కాంగ్రెస్ నాయకులు కునూరు సాయికుమార్ గౌడ్ 10 వెల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు ఆ కుటుంబానికి మనో ధైర్యం కల్పించారు ,విరి వెంట పాల్గొన్నారు వనం కిష్టయ్య, కోడి పాండు నాథ్ ,వనం ర వీందర్ , వనం సిద్దేశ్వర్, వనం చిన్న శంకరయ్య,అంతటి మల్లేశం గౌడ్ , ఇప్ప పాండురం గారెడ్డి, జిల్లా శ్రీనివాస్, అర్చనపల్లి అంబదాస్ , గుంజే సత్తయ్య,తదితరులు పాల్గొన్నారు,

# ఆర్థిక సహాయం అందజేత



**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

రామన్నపేట మండలం బోగారం గ్రామానికి చెందిన చేనేత కార్మికుడు వనం చక్రపాణి అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు ఇడం శ్రీనివాస్ మృతునికి పూలమాల లేసి నివాళులర్పించి కుటుంబానికి 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘం పెద్దలు కోడి పాండునాథ్, జెల్ల యాదగిరి,మండల ఉపాధ్యక్షులు గంజి రంగయ్య,పద్మశాలి సంఘం మాజీ సహాయ కార్యదర్శి పున్న వెంకటేశం పాల్గొన్నారు.

# ఇండియన్ స్టాండర్డ్స్ అవార్డు దక్కించుకున్న మైహోం సిమెంట్

**చింతలపాలెం /మేళ్లచెరువు అక్షిత ప్రతినిధి**




సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండల కేంద్రంలో ఉన్నటువంటి మై హెూమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ సిమెంట్ తయారీలో ఉన్నత నాణ్యతా ప్రమాణాలను పాటిస్తున్నందుకు గాను బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్, భారత ప్రభుత్వం, హైదరాబాద్ శాఖ వారు అవార్డు ప్రశంసాపత్రము అందజేశారు. ప్రపంచ ప్రమాణాల దినోత్సవం - 2024 సందర్భంగా తెలంగాణా రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో,ఇట్టి అవార్డు ప్రశంసాపత్రము డాక్టర్ జి. మల్సూర్, కమిషనర్ ఆఫ్ ఇండస్ట్రీస్, తెలంగాణా ప్రభుత్వం పి.వి. శ్రీకాంత్, డైరెక్టర్, బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ హైదరాబాద్ చేతుల మీదుగా సంస్థ సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజర్ విజయ భాస్కర్ రెడ్డి అందుకొన్నారు. ఈ సందర్భంగా సంస్థ ప్రెసిడెంట్ వర్క్స్ యూనిట్ హెడ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్, భారత ప్రభుత్వం నిర్దేశించినటువంటి సూచనలు ప్రమాణాలు తో సిమెంట్ తయారీలో ఉన్నతమైన నాణ్యత ప్రమాణాలను పాటించినందుకు ఈ అవార్డు భారత ప్రభుత్వం అందచేసిందని ఆయన తెలిపారు. అవార్డు దక్కడం లో ఉద్యోగుల సమిష్టి కృషి అని, యాజమాన్యము ఉద్యోగుల యొక్క సహకారంతో భవిష్యత్తులో మరిన్ని అవార్డులు ప్రశంశలు అందుకునేలా కృషి చేస్తామని ఆయన అన్నారు.

# పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ వెంటనే విడుదల చేయాలి

**వరంగల్, అక్షిత బ్యూరో:**



గత మూడేళ్లుగా పెండింగ్ లో ఉన్న పీజీ రియంబర్స్మెంట్ స్కాలర్షిప్పు తక్షణమే విడుదల చేయాలని,విడుదల చేయకపోవడంతో ప్రైవేట్ డిగ్రీ పేజీ కళాశాలలు ఈ నెల 14 నుండి రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ కళాశాలలో నిరవదిక బందును పిలుపునివ్వడం జరిగిందనీ, దీనివల్ల విద్యార్థుల తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఉందని తక్షణమే రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్పందించి రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు 6000 పైచిలుకు పెండింగ్ లో ఉన్న రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్స్ విడుదల చేయాలని విద్యార్థి సంఘాల బాధ్యులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం నాడు తమ్మెర భవన్ లో జిల్లా కార్యాలయంలో మీడియా సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ల్యధల్ల శరత్ ఏఐఎస్బి జిల్లా. కో కన్వీనర్ పెండ్యాల సతీష్ పిడిఎస్ యు జిల్లా కార్యదర్శి ఎండి మిషన్ సుల్తానా లు మాట్లాడుతూనాన్ ప్రొఫెషనల్ 2000 కోట్లు ప్రొఫెషనల్ 4000 కోట్లు గాను పెండింగ్ ఉపకార వేతనాలు బకాయిలు ఉండడంతో ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు నిర్వాదిక బంద్ నిర్వహిస్తున్నాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ వి విడుదల చేయకపోవడంతో ఈ నిర్వాదిక బంధు నిర్వహిస్తున్నట్లు ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు చెబుతున్నాయని, గత ప్రభుత్వాలు మాదిరిగానే రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్య రంగాన్ని పూర్తిస్థాయిలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని వారు విమర్శించారు. గత మూడు ఏళ్లుగా పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు అంతేకాకుండా ప్రైవేట్ కళాశాల అసోసియేషన్ ఇచ్చిన నిరవధిక బందు వల్ల పేద మధ్య తరగతి విద్యార్థులు సెమిస్టర్లు నష్టపోయే ప్రమాదం ఉందని కావున తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ప్రవేట్ డిగ్రీ కళాశాలల అసోసియేషన్ తొ చర్చలు జరిపి బందు ను తక్షణమే విరమించి పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్ , రియంబర్స్మెంట్ ను తక్షణమే విడుదల చేయాలని వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు కార్యక్రమంలో వామపక్ష విద్యార్థి సంఘం నేతలు పాల్గొన్నారు..

# అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ వల్ల చేనేతకు ముప్పు తప్పదు



**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

రైల్వే స్టేషన్ కు ఆనుకొని ఆదాని గ్రూప్ ఆఫ్ కంపెనీ ఏర్పాటు చేయబోతున్న అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ వల్ల చేనేత పరిశ్రమకు ముప్పు తప్పదని పద్మశాలి సంఘం మండల గౌరవ అధ్యక్షులు సంగిశెట్టి సుదర్శన్, పట్టణ అధ్యక్షులు రచ్చ యాదగిరి ఆందోళన వ్యక్తం చేశారు. సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటు ప్రతిపాదిత ప్రాంతంలోని గేట్ బుధవారం పద్మశాలి సంఘం, చేనేత కార్మిక సంఘం, చేనేత వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామన్నపేట ప్రాంతం ఎంతో ప్రశాంతంగా ఆరాధకరమైన వాతావరణం ఉంటుందని, రామన్నపేట, బోగారం, ఇంద్రపాలనగరం, వెల్లంకి, సిరిపురం, జనంపల్లి గ్రామాలలో చేనేత వృత్తి చేసుకొని జీవనం సాగించేవారు అధికంగా ఉన్నారన్నారు. నూలుకు రంగులద్ది, అలుగుచాపడం, ఆరబెట్టడం తదితర పనులన్నీ ఆరుబయటే చేస్తారని, సిమెంటు దుమ్ము గాలిలో లేచి వచ్చి వాటిపై పడితే, వస్త్రం నాణ్యత లోపిస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల ఆరోగ్యాలు కూడా దెబ్బతింటాయని కుటుంబాలు చిన్న భిన్నం అవుతాయని వారన్నారు. కాలుష్యాన్ని వెదజల్లే ఈ సిమెంట్ పరిశ్రమను నెలకొల్పుటకు అనుమతి వద్దని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఎట్టి పరిస్థితులలో ఈ పరిశ్రమను నెలకొల్పకుండా అడ్డుకుంటామని, ఈనెల 23న నిర్వహించే ప్రజాభిప్రాయ వేదికకు తరలివచ్చి ముక్తకంఠంతో ముక్తకంఠంతో వ్యతిరేకిస్తామని వారన్నారు. అనంతరం స్థానిక తహసిల్దార్ లాల్ బహదూర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిరిపురం గ్రామ మాజీ సర్పంచ్ అప్పం లక్ష్మీనర్సు, పద్మశాలి సంఘం నాయకులు జెల్లా శ్రీనివాస్, కైరంకొండ నాగభూషణం, పున్న వెంకటేశం, జెల్లా వెంకటేష్, గంజి చంద్రయ్య, మహేశ్వరం అశోక్, గంజి అశోక్, చలమల్ల రమేష్, అఖిలపక్ష నాయకులు, పర్యావరణ పరిరక్షణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలి

వరంగల్, అక్షిత బ్యూరో:

కార్మికులకు కనీస వేతనాలు 26,000 ఇవ్వాలని సీపీఐ ఎం ఎల్, ఆధ్వర్యం లో వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ నందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి అక్కెనపల్లి యాదగిరి పాల్గొని ప్రసంగించారు వరంగల్ జిల్లాలో లక్షలాది మంది కార్మికులు కనీస వేతనాలు అందక కుటుంబాలను పోషించుకోవడంలో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని కార్మికులు పనిచేస్తున్న కంపెనీలు కారా?నాలు దగ్గర ఉన్న కార్మికులకు యజమాన్యం నుండి కనీస వేతనాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని యాదగిరి డిమాండ్ చేశారు కార్యక్రమం లో సిపిఐ. ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా నాయకులు రవిరాకుల ప్రసంగి జన్ను ప్రవీణ్ కంది రవి తదితరులు పాల్గొన్నారు.

# గీతా కార్మికులు రక్షణ కిట్లను ఉపయోగించుకోవాలి...

## జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**



కల్లు గీత కార్మికుల ప్రాణరక్షణకు అందిస్తున్న కాటమయ్య రక్షణ కవచాలను సద్వినియోగం చేసుకోవాలని జనగామ ఎమ్మెల్యే డాక్టర్. పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం జనగామ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే నివాసంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్షణ కిట్ల పంపిణి కార్యక్రమంలో ఆయన పాల్గొని, గీత కార్మికులకు కిట్లను పంపిణి చేశారు... ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ... గీతా కార్మికుల సంక్షేమం, రక్షణ కోసం కిట్లు అనేక విధాలుగా దోహ దపడుతాయని పేర్కొన్నారు...



రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే నిత్యం ఏదోక చోట గౌడ కార్మికులకు ప్రమాదాలు సంభావిస్తున్నాయి. ఇలాంటి ప్రమాదాలు జరగకుండా ప్రాణాలు కాపాడుకోవడానికి గౌడన్నలకు రక్షణ కవచం ఉపయోగం పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ, ఎక్సైజ్ ఎస్సైలు, ఎక్సైజ్ పోలీస్ సిబ్బంది, గౌడ సంఘ నాయకులు, బి ఆర్ ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, గీతా కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# రామన్నపేట విద్యుత్ శాఖ నూతన ఏడి గా కట్ట శ్రీకాంత్

## – సన్మానం చేసిన ఎస్సీ ఎస్టీ చౌటుప్పల్ డివిజన్ నాయకులు





**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

రామన్నపేట విద్యుత్ శాఖ డివిజన్ కార్యాలయంలో నూతన ఏడి గా కట్ట శ్రీకాంత్ బాధ్యతలు చేపట్టారు. నూతనంగా వచ్చిన ఏడి కట్ట శ్రీకాంత్ ని ఎస్సీ ఎస్టీ చౌటుప్పల్ డివిజన్ కమిటీ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ డివిజన్ అధ్యక్షులు చింతపెల్లి సూర్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ముత్యాల బిక్షపతి, సహాయ కార్యదర్శి నరసింహ, జిల్లా నాయకులు లక్ష్మీ నరసింహ, రామన్నపేట సబ్ డివిజన్ లీడర్ దేశపాక అశోక్, రామన్నపేట సెక్షన్ లీడర్ కొమ్ము సైదులు, వలిగొండ సెక్షన్ లీడర్ అశోక్, శ్రీనివాస్, కిరణ్, ముత్యాల మహేష్, దేవేందర్, చిన్నపాక రమేష్, దేశపాక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రామన్నపేట విద్యుత్ శాఖ నూతన ఏడిఈ కట్ట శ్రీకాంత్, ఏఈ. కోటేశ్వర్ రావు

## – సన్మానం చేసిన వివిధ సంఘాల నాయకులు



**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

రామన్నపేట విద్యుత్ శాఖ సబ్ డివిజన్ కార్యాలయంలో నూతన ఏడిఈ కట్ట శ్రీకాంత్ , రామన్నపేట సెక్షన్ ఏఈగా కోటేశ్వరరావులు బుధవారం బాధ్యతలు చేపట్టారు. నూతనంగా వచ్చిన ఏడి కట్ట శ్రీకాంత్ ను ఎస్సీ ఎస్టీ చౌటుప్పల్ డివిజన్ కమిటీ నాయకులు, 1104 యూనియన్ నాయకులు, టిఆర్వి కేఎస్ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు అల్లె రమేష్, గంగుల సోమేశ్వర్ రెడ్డి, చింతపెల్లి సూర్యనారాయణ, ముత్యాల బిక్షపతి, నరసింహ, లక్ష్మీ నరసింహ, వెంకటేశ్వర్లు, ఏం నటరాజ్, ఎస్ జే పి. సైదులు, చాంద్ , దేశపాక అశోక్,కొమ్ము సైదులు, పబ్బు కృష్ణ, నల్ల రాములు, పి వేణు, అశోక్, శ్రీనివాస్, కిరణ్, ముత్యాల మహేష్, దేవేందర్, చిన్నపాక రమేష్, దేశపాక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బొడ్రాయి ప్రత్యేక పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే నరేందర్

**వరంగల్, అక్షిత బ్యూరో:**

ఏకాశిల నగర్ లో నూతనంగా ప్రతిష్టించబడిన బొడ్రాయి వేడుకల కార్యక్రమం కు కమిటీ వారి ఆహ్వానం మేరకు హాజరై ప్రత్యేక పూజ కార్యక్రమంలు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర వరంగల్ తొలి మేయర్, మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్. అనంతరం వారికి కి శాలువాతో కమిటీ వారు సత్కారించి తీర్థప్రసాదలు అందచేసారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

## సంపాదకీయం...

# ఆకలి సూచిలో అధమం

ఏమీ లేకపోయినా ఇలాలిమారి కోడి ఇల్లెక్కి కూసిందన్నది లోకోక్తి. పదేళ్ల తమ జమానాలో దేశం అంతైంది ఇంతైందని ప్రధాని మోడీ, బిజెపి, వారి వందిమాగదులు దేశ విదేశాల్లో గొప్పలకు పోతున్న సమయంలో తాజాగా 2024 సంవత్సరానికి ప్రకటించిన ప్రపంచ ఆకలి సూచి (గ్లోబల్ హంగర్ ఇండెక్స్-జిహెచ్ఐ) అదంతా వాగాడంబరమేనని కొట్టిపారేసింది. మొత్తం 127 దేశాల్లో భారత్ 105వ స్థానంలో నిలిచింది. కన్సర్న్ వరల్డ్ వైడ్, వెల్ట్ హంగర్ లైఫ్ సంస్థలు సంయుక్తంగా జిహెచ్ఐ వివరాలను ఏటా ప్రచురిస్తున్నాయి. అత్యంత సిగ్గుచేటైన విషయం ఏంటంటే.. మన పొరుగునున్న నేపాల్, శ్రీలంక, మయన్మార్, పాకిస్తాన్, అఫ్ఘనిస్తాన్ కంటే కూడా ఇండియా వెనకబడటం. తెల్లారి లేస్తే పాక్, అఫ్ఘాన్‌లపై ఒంటికాలిపై లేచే మోడీ సర్కారుకు ఈ పరిణామం తలదించుకోవాల్సిన అగత్యాన్ని కల్పిస్తుంది. ప్రస్తుత నివేదికలో భారత్ స్కోరు 27.3 శాతం. 2016లోని 29.3 శాతం కంటే కొద్దిపాటి మెరుగుదల ఉందనిపించినా పొరుగు దేశాలతో పోల్చితే ఇంకా వెనకబాటే కొనసాగడాన్ని గమనించాలి. ఆకలి సమస్యలో మన దేశం 'తీవ్ర స్థాయి' కేటగిరీలోనే ఉందని జిహెచ్ఐ కుండబద్దలు కొట్టింది. దీన్నిబట్టి స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటినా ప్రజల ఆకలి కేకలు మిన్నంటుతూనే ఉన్నాయని తెలుస్తుంది.




భారత్‌లో పోషకాహార లోపంతో బాధ పడేవారి సంఖ్య అంతకంతకూ పెరుగుతోందన్న జిహెచ్ఐ ఉద్ఘాటన ఆందోళనకర విషయం. సర్వ రోగాలకు హేతువు పోషకాహార లోపమని ఆరోగ్య శాస్త్రాలు నొక్కి వక్కాణిస్తున్నాయి. ఐదేళ్లలోపు చిన్నారుల్లో 2.9 శాతం మంది మృత్యువాత పడుతుండటం విషాదం. 13.7 శాతం మంది పోషకాహార లోపంతో బాధ పడుతున్నారు. ఎత్తుకు తగ్గ బరువు లేని పిల్లల సంఖ్య మన దేశంలోనే ఎక్కువ. బాలల్లో 35.5 శాతం మందిలో కుంగుబాటు కనిపిస్తోంది. పరిస్థితులు ఇలా అఘోరిస్తుంటే నేటి బాలలు భావి భారత పౌరులు ఎలా కాగలుగుతారు? జిహెచ్ఐలో దేశాల జాబితాలో భారత్ ఎక్కడో చిట్ట చివరన కునారిల్లడానికి ప్రభుత్వాల వైఫల్యమే కారణం. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రతి పౌరునికీ జీవించే హక్కు కల్పించింది. ఆహారం అనేది పౌరుల ప్రాథమిక హక్కు. యుపిఎ ప్రభుత్వం ఆహార భద్రతా చట్టం తెచ్చింది. మూడింట రెండు వంతుల జనాభా ఆ చట్టం కిందకు వస్తారు. ఒక్కొక్కరికి ఐదు కిలోల చొప్పున సబ్సిడీపై ఆహార ధాన్యాలివ్వాలి. మోడీ ప్రభుత్వం ఈ చట్టం నిర్వీర్యానికి చేయని ప్రయత్నం లేదు. కరోనా సమయంలో అదనంగా ఇచ్చిన ఉచిత బియ్యం, గోధుమల మాటున అంతకుముందు నుంచీ సబ్సిడీపై ఇస్తున్న ఆహార ధాన్యాలకు ఎగనామం పెట్టింది. రైతుల నుంచి ఎంఎస్‌పిపై ధాన్యాల సేకరణను తగ్గించింది. ఎఫ్‌సిఐని కుదించింది. సెంట్రల్ వేర్ హౌసింగ్‌ను డీమోనిటైజేషన్ పైప్‌లైన్‌లో పెట్టింది. ప్రజాపంపిణీ వ్యవస్థకు గండి కొడుతోంది. నగదు బదిలీని పాదుకొల్పుతోంది. నూతన జాతీయ విద్యావిధానం పేరిట అంగన్‌వాడీ కేంద్రాల ప్రైవేటీకరణ, ఎత్తివేత, విద్యా హక్కు చట్టానికి తూట్లు పొడిచి పిల్లల మధ్యాహ్న భోజనానికి మంగళం, ఇలాంటి ఎన్నో కుసంస్కరణలకు ఒడిగట్టింది. ధరల పెరుగుదల సరేసరి. వాటి ప్రభావమే ఆకలి సూచీలో భారత్‌కు చివరి స్థానాలను పదిలపర్చింది. ప్రపంచంలో 2030 నాటికి ఆకలి సమస్య లేకుండా చేయాలన్న లక్ష్యం సాకారం అయ్యే సూచనలు కనిపించట్లేదని జిహెచ్ఐ నివేదిక స్పష్టం చేసింది. 127 దేశాల్లో 42 దేశాలు ఇప్పటికీ తీవ్ర ప్రభావ కేటగిరీలో ఉండటమే ఆ అభిప్రాయానికి కారణం. ఆకలి, వాతావరణ మార్పులు, లింగ అసమానత్వం.. ఈ మూడింటికీ ఒకదానితో ఒకటి ముడిపడి ఉందన్న నివేదిక అంచనా పాలకులకు ఆక్షేపణీయమైనది. వివక్షా పూరిత నిబంధనలు, లైంగిక హింస మహిళలకు, మైనార్టీలకు ఆహార భద్రతను దూరం చేస్తున్నాయన్నది మన దేశంలోనూ అనుభవపూర్వకమే. వాతావరణ మార్పులు సైతం ఆహార భద్రతకు ప్రతిబంధకంగా తయారయ్యాయన్నదీ నిజమే. జనీవాకు చెందిన ఎన్విరాన్‌మెంట్ నెట్‌వర్క్ అక్టోబర్ 16ను ప్రపంచ ఆహార హక్కు దినోత్సవంగా ప్రకటించి అమలు చేస్తోంది. ఆ స్ఫూర్తితోనైనా ప్రభుత్వాలు తమ ప్రజల ఆహార భద్రతకు, పౌష్టికాహార కల్పనకు పూచీ పడాలి.

# కాశ్మీర్‌లో కొలువుదీరిన కొత్త ప్రభుత్వం

### సిఎంగా ఒమర్ అబ్దుల్లా ప్రమాణం

### కేబినెట్‌లోకి ఐదుగురు మంత్రులకు చోటు

### ఓ మహిళా మంత్రికి అవకాశం ఇచ్చిన సిఎం

### ఫ్రెండ్లీ పోలీసింగ్ ఉండాలని డిజిపికి సిఎం ఆదేశాలు

### సిఎం పదవి ముళ్ల కిరీటం లాంటిదన్న ఫరూక్ అబ్దుల్లా

**శ్రీనగర్, అక్షిత ప్రతినిధి :**



జమ్మూ కశ్మీర్ నూతన ముఖ్యమంత్రిగా ఒమర్ అబ్దుల్లా ప్రమాణస్వీకారం చేశారు. లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఆయనతో ప్రమాణం చేయించారు. బుధవారం ఉదయం 11.30 గంటలకు శ్రీనగర్‌లోని షెరి కశ్మీర్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో ఒమర్ ప్రమాణస్వీకారం చేశారు. ఐదుగురిని తన క్యాబినెట్‌లోకి తీసుకున్నారు. వీరిలో నేషనల్ కాన్ఫరెన్స్ నుంచి నలుగురు, ఒక స్వతంత్ర అభ్యర్థి ఉన్నారు. ఎన్సీతో కూటమిగా ఎన్నికల్లో పోటీ చేసిన కాంగ్రెస్ పార్టీ నూతన ప్రభుత్వంలో చేరడం లేదని, బయట నుంచి మద్దతిస్తామని తెలిపింది.శ్రీనగర్‌లోని షేర్-ఇ-కశ్మీర్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ సెంటర్‌లో జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమానికి కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీలు హాజరయ్యారు. వీరితో పాటు ఇండియా కూటమికి చెందిన ఇతర నేతలు వచ్చారు. జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక హోదా రద్దు చేసి, కేంద్ర పాలిత ప్రాంతంగా ప్రకటించిన తర్వాత ఏర్పాటైన తొలి ప్రభుత్వం ఇది. ఈ ప్రభుత్వానికి కాంగ్రెస్ వెలుపలి నుంచి మద్దతు ప్రకటించింది. ముఖ్యమంత్రిగా ఒమర్ అబ్దుల్లా ప్రమాణస్వీకారం చేసిన కొద్ది సేపటికే పోలీసులకు తొలి ఆదేశాలిచ్చారు. వీఐపీల పర్యటన సమయంలో రోడ్లపై ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని, లాఠీలు చూపించడం, దురుసుగా ప్రవర్తించడం చేయరాదని ఆదేశించారు. సీఎంగా తన రాకపోకల కోసం గ్రీన్ కారిడార్ ఏర్పాటు చేయాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా ఒక పోస్ట్ చేశారు. జమ్మూకశ్మీర్ డీజీపీతో ఫోనులో మాట్లాడాను. వీఐపీల రాకపోకల సమయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలకరాదని చెప్పాను. లాఠీలు ఝళిపించడం, దురుసుగా ప్రవర్తించడం చేయవద్దని ఆదేశాలిచ్చాను. మన ప్రవర్తన పీపీల్స్-ఫ్రెండ్లీగా ఉండాలని నా మంత్రివర్గ సహచరులకు కూడా సూచించాను. ప్రజాసేవ కోసమే పదవుల్లో ఉన్నాం, వారికి అసౌకర్యం కలిగించడానికి కాదని చెప్పాను అని ఒమర్ ఆ ట్వీట్‌లో పేర్కొన్నారు. ప్రమాణం చేసిన మంత్రుల్లో ఒకే ఒక్క మహిళ ఉన్నారు. ఆమే సకీనా ఈటూ సకీనా.. దక్షిణ కశ్మీర్‌కు చెందిన కుల్గామ్ జిల్లాలోని డీహెజ్ పోరా అసెంబ్లీ నియోజకవర్గం నుంచి విజయం సాధించారు. ఆమె పీపుల్స్ డెమోక్రాటిక్ పార్టీ అభ్యర్థి గుల్జార్ అహ్మద్ దర్‌పై 17,449 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ప్రముఖ రాజకీయ కుటుంబం నుంచి వచ్చిన ఆమె నేషనల్ కాన్ఫరెన్స్‌లో వివిధ హోదాల్లో పనిచేశారు. ఆమె తండ్రి వలీ మోహమ్మద్ ఈటూ.. ఈ పార్టీలో కీలకంగా వ్యవహరించారు. జమ్మూకశ్మీర్ అసెంబ్లీ స్పీకర్‌గా పనిచేశారు. ఆయన 1994లో హత్యకు గురయ్యారు. ఆ తర్వాత తండ్రి వారసత్వాన్ని అందుకొని ముందుకు సాగుతోన్న ఆమె సోదరుడిని 2001లో ఉగ్రవాదులు బలిగొన్నారు. అప్పుడు ఆమె వైద్యవిద్యను అభ్యసిస్తున్నారు. తండ్రి, సోదరుడి మరణాలతో వెనకడుగు వేయని ఆమె రాజకీయ ప్రయాణాన్ని మొదలుపెట్టారు. ఆమెపై కూడా 20 సార్లకు పైగా హత్యాయత్నాలు జరిగాయి. వాటన్నింటిని దాటుకొని.. జమ్మూకశ్మీర్ ప్రభుత్వంలో వివిధ హోదాల్లో పనిచేశారు. లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో ప్రతిపక్ష నేతగా బాధ్యతలు నిర్వర్తించారు. పర్యాటక శాఖ, విద్యాశాఖ సహాయ మంత్రిగా పనిచేశారు. 2008 నుంచి 2014 వరకు సామాజిక సంక్షేమ శాఖ మంత్రిగా ఉన్నారు. 53 ఏళ్ల వయసులో తాజాగా కేబినెట్ మంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. జమ్మూకశ్మీర్‌లో ప్రజాదరణ ఉన్న అతి కొద్దిమంది

మహిళా నేతల్లో ఈమె ఒకరు. సామాజిక సంక్షేమం, మహిళా సాధికారత, గ్రామీణాభివృద్ధికి సంబంధించిన పలు సమస్యలను పరిష్కరించి ప్రజల మన్ననలు పొందారు. జమ్మూలోని నౌషేరా నుంచి ఎన్నికైన సురిందర్ చౌధరీ డిప్యూటీ సీఎంగా ప్రమాణ స్వీకారం చేశారు. జమ్మూ ప్రాంతం ప్రజల గళాన్ని వినిపించేందుకు ఆయన్ను ఈ పదవికి ఎంపిక చేసినట్లు ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా వెల్లడించారు. ఈ ప్రభుత్వంలో తమకు ప్రాతినిధ్యం వహించేవారు లేరని జమ్మూ ప్రజలు బాధపడాల్సిన పనిలేదు. ఆ ప్రాంతం నుంచి ఉపముఖ్యమంత్రిని ఎంపిక చేశాను. దీంతో ఈ ప్రభుత్వం తమదని స్థానిక ప్రజలు భావిస్తారని సీఎం అన్నారు. అయితే.. ఈ కార్యక్రమం అనంతరం ఆయన తండ్రి, నేషనల్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడు ఫరూక్ అబ్దుల్లా మీడియాతో మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సీఎం బాధ్యత ముళ్ల కిరీటం లాంటిదని.. ప్రజల ఆశలను నెరవేర్చడంలో దేవుడు తన తనయుడికి అండగా ఉండాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రం ముందు ఎన్నో సవాళ్లు ఉన్నాయి. ఈ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చుతుందని నేను నమ్ముతున్నాను అని ఫరూక్ అబ్దుల్లా అన్నారు. కొత్త ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత రాష్ట్ర హోదా పునరుద్ధరణ అని ఒమర్ అబ్దుల్లా కుమారుడు జమీర్ అబ్దుల్లా పేర్కొన్నారు.



# బిల్డర్లను బెదిరించేందుకు హైడ్రా

### బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

బిల్డర్లు, వ్యాపారవేత్తలను భయపెట్టేందుకు హైడ్రాను తీసుకొచ్చారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెండ్ కెటిఆర్ ఆరోపించారు. మూసీ పేరుతో జరుగుతున్న దోపిడీని ప్రజల్లోకి తీసుకెళ్తాం. మురుగునీటి శుద్ధి కేంద్రాలను వందశాతం మేమే పూర్తిచేశామని కేటీఆర్ తెలిపారు. కూకట్‌పల్లిలో 1980లో కాంగ్రెస్ ప్రభుత్వమే 20 వేల మందికి పట్టాలు ఇచ్చిందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. అవే ఇళ్లను ఇప్పుడు ఆక్రమణలని అంటున్నారని విమర్శించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పేదలకు అండగా ఉంటామని.. రక్షణ కవచంలా నిలుస్తామన్నారు. రేవంత్‌రెడ్డి పంపే బుల్డోజర్లకు తాము అడ్డంగా నిలబడతామని చెప్పారు. హైదరాబాద్‌లో ఎస్టీపీలు(మురుగు నీటి శుద్ధి కేంద్రాలు), ఎస్ఎన్‌డీపీ పనులను పరిశీలిస్తామని పేర్కొన్నారు. బస్తీల్లోకి వెళ్లి భరోసా కల్పిస్తాం.. లీగల్ సెల్ ద్వారా అండగా ఉంటాం. హైడ్రా వసూళ్లతోనే నాంపల్లిలో కాంగ్రెస్, మజ్లిస్ నేతల గొడవ జరిగింది. రాడార్ స్టేషన్‌తో స్థానికులకు ఒక్క ఉద్యోగం కూడా రాదు. పర్యావరణానికి నష్టం కలిగించే ప్రాజెక్టుకు అనుమతి ఎలా ఇస్తారు? మూసీ సుందరీకరణకు రూ.లక్షా 50 వేల కోట్లు ఎలా తెస్తారు? ప్రభుత్వ అనాలోచిత విధానాలతోనే పేదలకు ఇబ్బందులు. సరైన ప్రణాళిక లేకుండా ఇష్టం వచ్చినట్లు ముందుకెళ్తున్నారు. మూసీ విషయంలో రోజుకోమాట మాట్లాడుతున్నారు. దీని పరిధిలోని పేదల ఇళ్లు కూలుస్తామని అంటున్నారు.

# సినీనటి జయప్రదకు ఊరట

### ఎన్నికల ఉల్లంఘన కేసు కొట్టివేత

**లక్నో, అక్షిత ప్రతినిధి :**

మాజీ ఎంపీ, సినీనటి జయప్రదకు ఊరట లభించింది. 2019 లోక్‌సభ ఎన్నికల్లో కోడ్ ఉల్లంఘన కేసులో రాంపుర్‌లోని ఎంపీ-ఎమ్మెల్యే ప్రత్యేక కోర్టు ఆమెను నిర్దోషిగా తేల్చింది. ఉత్తర్‌ప్రదేశ్‌లోని రాంపుర్ స్థానం నుంచి భాజపా అభ్యర్థిగా జయప్రద పోటీ చేసిన విషయం తెలిసిందే. అయితే, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉన్నప్పటికీ.. అనుమతి లేకుండా నూర్‌పుర్‌లో బహిరంగ సభ నిర్వహించి రోడ్డును ప్రారంభించారన్న ఆరోపణలు ఆమె ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ఆమెపై స్వార్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసును విచారించిన న్యాయస్థానం.. సరైన సాక్ష్యాధారాలు లేని కారణంగా ఆమెను నిర్దోషిగా తేల్చింది. ఈ విషయాన్ని జయప్రద తరఫు న్యాయవాది అరుణ్ ప్రకాశ్ సక్సేనా మీడియాకు వెల్లడించారు. తనను నిర్దోషిగా ప్రకటిస్తూ న్యాయస్థానం ఇచ్చిన తీర్పుపై జయప్రద హర్షం వ్యక్తం చేశారు. నన్ను రాంపుర్ రాకుండా అడ్డుకోవాలని కొందరు కుట్రలు పన్నుతున్నారు. కానీ ఇది నా రెండో ఇల్లు. మళ్లీ మళ్లీ ఇక్కడికి వస్తూనే ఉంటా అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఇక్కడి నుంచే పోటీ చేస్తానని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. యూపీలోని సంభాల్ జిల్లాలోని కుందార్కి అసెంబ్లీ స్థానం నుంచి ఉప ఎన్నికల్లో ఆమె పోటీ చేస్తారన్న ఊహాగానాలపై మీడియా ప్రశ్నించగా.. దీనిపై నిర్ణయం అగ్రనేతలదేనన్నారు.

# ఎపిలో 13 రహదారులకు 400 కోట్లు మంజూరు

### కేంద్రమంత్రి నితిన్ గడ్కరీకి ఎంపి లావు కృతజ్ఞతలు

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో టీడీపీ ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు బుధవారం నాడు భేటీ అయ్యారు. సీఆర్ఐఎఫ్ పథకం కింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 13 రాష్ట్ర రహదారుల అభివృద్ధికి రూ. 400 కోట్లు మంజూరు చేసినందుకు ధన్యావాదాలు తెలిపారు. చిలకలూరిపేట మున్సిపాలిటీ - జాతీయ రహదారికి ఇరువైపులా కుప్పగంజి వాగు నుండి వోగేరు వాగు వరకు సుమారు 8 కి.మీ అవుట్‌ఫాల్ డ్రైన్‌ల నిర్మాణం కోసం ప్రత్యేక గ్రాంటు విడుదల చేయాలని నితిన్ గడ్కరీని ఎంపీ లావు కృష్ణదేవరాయలు కోరారు. ఈ అభ్యర్థనకు కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారు. కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన రోడ్లు ఇవే.. దుర్గి నుండి వెల్దుర్తి రోడ్డు, పాలువాయి జంక్షన్ నుండి సత్రశాల రహదారి వయా పాశర్లపాడు, జెట్టిపాలెం రోడ్డు,- మాచర్ల కొండ, గొట్టిపాళ్ల మీదుగా సౌత్ రోడ్, కండ్లకుంట / గుడిపాటి చెరువు నుండి లోయపల్లి-లచ్చమ్మబావి తండా రోడ్డు వరకు రోడ్డు, అలాగే గుంటూరు జిల్లాలోని గుంటూరు-నల్లపాడు రైల్వే సెక్షన్‌లో 4-లేన్ శంకర్ విలాస్ రోడ్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి రూ. 98 కోట్లను మంజూరు చేసిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కారికి కృతజ్ఞతలు తెలిపారు. కొండమోడు - పేరేచర్ల జాతీయ రహదారికి రూ. 881.61 కోట్లు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది. 49.917 కిలోమీటర్లు దూరం ఉన్న ఈ జాతీయ రహదారి 4లైన్ల పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని ఎంపీ లావు కృష్ణదేవరాయలు తెలిపారు. ఈ జాతీయ రహదారికి అనుబంధంగా సత్తెనపల్లి, మేదికొండూరుల వద్ద రెండు బైపాస్ రోడ్లు నిర్మించనున్నట్లు ఎంపీ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదిక ఎక్స్‌లో ఒక పోస్ట్ చేశారు.

# తిరుమలలో భారీ వర్షాలు

### విరిగిపడ్డ కొండచరియలు

తిరుమల, వర్షాల కారణంగా తిరుపతి నుంచి తిరుమలకు వెళ్లే ఘాట్‌రోడ్డులో కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ ఘటనలో స్వల్పంగా బండరాళ్లు రోడ్డుపై పడ్డాయి. జేసీబీల ద్వారా సిబ్బంది వాటిని తొలగిస్తున్నారు. ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా తితిదే ముందస్తు చర్యలు చేపట్టింది.శ్రీవారి పాదాలు, ఆకాశ గంగ, జాపాలి, పాపవినాశనానికి భక్తులను తితిదే అనుమతించడం లేదు. ఇప్పటికే తిరుమలలో వీఐపీ బ్రేక్ దర్శనాలను రద్దుచేశారు. వర్షాల కారణంగా భక్తుల భద్రత దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నారు. తిరుమల గిరుల్లో వర్షాలతో మాల్వాడిగుండం భారీగా ప్రవహిస్తోంది. కొండల నుంచి వస్తున్న నీటితో తిరుపతి కాలనీల్లోకి వరద వచ్చి చేరుతోంది. రాజీవ్‌గాంధీ కాలనీ, ఆటోనగర్, కొరమీనుగుంటలో వరద వస్తోంది. తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం గుడిమల్లం వద్ద సీత కాల్వ కాజ్‌వేపై వరద ప్రవహిస్తోంది. వర్షాల కారణంగా జిల్లా కలెక్టరేట్‌తో పాటు మండల, డివిజన్, జిల్లా స్థాయిలో కంట్రోల్‌రూమ్‌లు ఏర్పాటు చేశారు. గూడూరు సబ్‌కలెక్టరేట్‌లో ఎస్డీఆర్ఎఫ్ బృందాలను అందుబాటులో ఉంచారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక

# ఆట



# ఇషాన్ కిషన్ రీఎంట్రీ..

**అక్షిత ప్రతినిధి :**

బంగ్లాదేశ్‌తో టీ20 సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేసిన టీమిండియా.. వచ్చే నెలలో సౌతాఫ్రికాతో మూడు టీ20ల సిరీస్ ఆడనుంది. నవంబర్ 8 నుంచి ఈ సిరీస్ ప్రారంభం కానుండగా.. సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలోని ద్వితీయ శ్రేణి జట్టుతో టీమిండియా బరిలోకి దిగనుంది. ఛాంపియన్స్ ట్రోఫీ 2025, వరల్డ్ టెస్ట్ ఛాంపియన్స్ షిప్ టోర్నీల నేపథ్యంలో ప్రధాన ఆటగాళ్లంతా టీ20 ఫార్మాట్‌కు దూరంగా ఉండనున్నారు. ఈ క్రమంలోనే సౌతాఫ్రికాతో టీ20 సిరీస్‌కు వెటరన్ ప్లేయర్లు పునరాగమనం చేసే అవకాశం ఉంది. స్టార్ బ్యాటర్ రుతురాజ్ గైక్వాడ్‌తో పాటు ఇషాన్ కిషన్ తిరిగి భారత జట్టులో చోటు దక్కించుకోనున్నారు. ఇషాన్ కిషన్‌ను స్పెషలిస్ట్ ఓపెనర్‌గా ఎంచుకునే ఛాన్స్ ఉంది. వికెట్ కీపర్లుగా సంజూ శాంసన్, జితేశ్ శర్మలు ఎంపికవ్వచ్చు. జితేశ్ శర్మను పక్కన పెడితే తిలక్ వర్మకు చోటు దక్కుతుంది. బంగ్లాదేశ్‌తో టీ20 సిరీస్‌లో సత్తా చాటిన నితీష్ కుమార్ రెడ్డి తన స్థానాన్ని నిలబెట్టుకోనున్నాడు. రియాన్ పరాగ్, రింకూ సింగ్‌లు కూడా జట్టులో కొనసాగనున్నారు. స్పిన్నర్లుగా వాషింగ్టన్ సుందర్, రవి బిష్ణోయ్, అక్షర్ పటేల్ ఎంపికయ్యే ఛాన్స్ ఉంది.



అర్ష్‌దీప్ సింగ్‌తో పాటు హర్షిత్ రాణా, మయాంక్ యాదవ్‌లు పేస్ బాధ్యతలు పంచుకోనున్నారు. నితీష్ కుమార్ రెడ్డి ఆస్ట్రేలియా పర్యటనకు ఎంపికైతే అతను ఈ సిరీస్‌కు దూరంగా ఉండనున్నాడు. బౌలింగ్ ఆప్షన్స్ ఎక్కువగా ఉండేలా ప్రణాళికలు రచిస్తున్న టీమిండియా మేనేజ్‌మెంట్.. బౌలింగ్ సామర్థ్యం కలిగిన బ్యాటర్లకే ప్రాధాన్యత ఇస్తోంది. బ్యాటింగ్ ఆల్‌రౌండర్ శివమ్ దూబే కూడా ఈ సిరీస్‌కు ఎంపికయ్యే ఛాన్స్ ఉంది.

సౌతాఫ్రికాతో టీ20 సిరీస్‌కు ఎంపికయ్యే భారత జట్టు(అంచనా):

సూర్యకుమార్ యాదవ్(కెప్టెన్), అభిషేక్ శర్మ, సంజూ శాంసన్(కీపర్), రింకూ సింగ్, హార్దిక్ పాండ్యా, రియాన్ పరాగ్, ఇషాన్ కిషన్, నితీష్ కుమార్ రెడ్డి, శివమ్ దూబే, రుతురాజ్ గైక్వాడ్/తిలక్ వర్మ, వాషింగ్టన్ సుందర్, రవి బిష్ణోయ్, జితేశ్ శర్మ(కీపర్), అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా, మయాంక్ యాదవ్

తుది జట్టు(అంచనా): ఇషాన్ కిషన్(కీపర్), అభిషేక్ శర్మ, సంజూ శాంసన్, సూర్యకుమార్ యాదవ్, రియాన్ పరాగ్, హార్దిక్ పాండ్యా, రింకూ సింగ్, నితీష్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, మయాంక్ యాదవ్, అర్ష్‌దీప్ సింగ్/హర్షిత్ రాణా

# గంభీర్-రోహిత్ బంపరాఫర్ ఇచ్చారు: సంజు శాంసన్

**అక్షిత ప్రతినిధి :**

బంగ్లాదేశ్‌తో జరిగిన టీ20 సిరీస్‌లో టీమిండియా వికెట్ కీపర్ సంజు శాంసన్ సెంచరీ సాధించాడు. యశస్వీ జైస్వాల్, శుభ్‌మన్ గిల్‌కు విశ్రాంతి ఇవ్వడంతో ఓపెనర్‌గా బరిలోకి దిగిన శాంసన్ అదరగొట్టాడు. అయితే వైట్ బాల్ క్రికెట్ వరకే తాను పరిమితం కానని, టెస్టు క్రికెట్‌లోనూ భారత్ తరఫున సత్తాచాటాలని భావిస్తున్నట్లు సంజు శాంసన్ తెలిపాడు. కెప్టెన్ రోహిత్ శర్మ, కోచ్ గౌతమ్ గంభీర్ తనని భారత టెస్టు జట్టులోకి పరిగణిస్తున్నారని శాంసన్ చెప్పాడు. ఈ విషయాన్ని దులీప్ ట్రోఫీకి ముందే తనకి తెలియజేశారని, రంజీ ట్రోఫీ మ్యాచ్‌లను ఎక్కువగా ఆడమని సూచించారని తెలిపాడు. టీ20 వరల్డ్ కప్‌కు ఎంపికైన సంజు శాంసన్ ఒక్క మ్యాచ్‌లోనూ ఆడే అవకాశం రాలేదు. అనంతరం జింబాబ్వే సిరీస్ ఆడిన శాంసన్ అర్ధశతకంతో మెరిశాడు. అయితే ఆ తర్వాత శ్రీలంక పర్యటనలో టీ20 సిరీస్‌లో రెండు మ్యాచ్‌ల్లో తుదిజట్టులో శాంసన్ అవకాశం దక్కించుకున్నాడు. కానీ రెండు మ్యాచ్‌ల్లోనూ డకౌటయ్యాడు. అనంతరం దులీప్ ట్రోఫీకి ఎంపికైన శాంసన్ సెంచరీతో మెరిశాడు. అదే జోరును బంగ్లాదేశ్ టీ20 సిరీస్‌లోనూ ప్రదర్శించాడు. "నాకు రెడ్ బాల్ క్రికెట్‌లో సత్తాచాటే నైపుణ్యం ఉంది. భారత్ తరఫున టెస్టుల ఆడటం నా కోరిక. టెస్టు క్రికెట్‌కు నన్ను పరిగణిస్తున్నట్లు టీమిండియా మేనేజ్మెంట్ దులీప్ ట్రోఫీకి ముందే తెలియజేసింది. రంజీ ట్రోఫీ మ్యాచ్‌లను సీరియస్‌గా ఆడమని సూచించింది" "ప్రస్తుతం నా సన్నద్ధత బాగుంది. శ్రీలంక సిరీస్ అనంతరం రాజస్థాన్ రాయల్స్ అకాడమీలో రాహుల్ ద్రవిడ్ సర్, జుబిన్ భారుచా సర్‌లతో నా ఆటపై శ్రమించాను. దులీప్ ట్రోఫీలో సాధించిన సెంచరీతో నాలో అత్మవిశ్వాసం మరింత పెరిగింది" అని సంజు శాంసన్ పేర్కొన్నాడు. కాగా, 29 ఏళ్ల సంజు శాంసన్ రంజీ ట్రోఫీలో కేరళ జట్టు తరఫున బరిలోకి దిగనున్నాడు. శుక్రవారం నుంచి కర్ణాటకతో ప్రారంభం కానున్న రెండో మ్యాచ్‌కు శాంసన్ అందుబాటులోకి వచ్చాడు.



# వరల్డ్ రికార్డ్‌పై కన్నేసిన రోహిత్ శర్మ

**అక్షిత ప్రతినిధి :**

సొంతగడ్డపై బంగ్లాదేశ్‌తో రెండు టెస్ట్‌ల సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేసిన టీమిండియా.. మరో ఆసక్తికర పోరుకు సన్నదమైంది. న్యూజిలాండ్‌తో బుధవారం(అక్టోబర్) నుంచి ప్రారంభం కానున్న మూడు టెస్ట్‌ల సిరీస్‌లో అమీతుమీ తేల్చుకోనుంది. బెంగళూరు వేదికగా జరిగే తొలి టెస్ట్‌తో ఈ సిరీస్‌కు తెరలేవనుంది. వర్షం కారణంగా ఈ మ్యాచ్‌కు అంతరాయం ఏర్పడింది. భారీ వర్షంతో ఇంకా మ్యాచ్ ప్రారంభం కాలేదు. మరోవైపు ఈ సిరీస్ గెలిచి వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్(డబ్ల్యూటీసీ) ఫైనల్ బెర్త్‌ను ఖరారు చేసుకోవడంతో పాటు సొంతగడ్డపై తమ జైత్రయాత్రను కొనసాగించాలని టీమిండియా భావిస్తోంది. సొంతగడ్డపై భారత్ ఇప్పటి వరకు వరుసగా 17 టెస్ట్ సిరీస్‌లు గెలిచింది. 18వ సిరీస్ విజయంపై కన్నేసింది. ఇక ఈ సిరీస్ ప్రారంభానికి ముందు టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మను ఓ అరుదైన ఘనత ఊరిస్తోంది. ఈ మూడు టెస్ట్‌ల సిరీస్‌లో రోహిత్.. 258 పరుగులు చేస్తే.. డబ్ల్యూటీసీ 2023-25 సైకిల్‌లో 1000 పరుగులు చేసిన తొలి భారత బ్యాటర్‌గా హిట్ మ్యాన్ నిలుస్తాడు. ప్రస్తుతం రోహిత్ శర్మ 742 పరుగులతో ఉన్నాడు. డబ్ల్యూటీసీలో రెండు సార్లు 1000కిపైగా పరుగులు చేసిన తొలి భారత బ్యాటర్‌గా కూడా రికార్డ్ అందుకుంటాడు. డబ్ల్యూటీసీ 2019-2021 ఎడిషన్‌లో రోహిత్ శర్మ 1094 పరుగులు చేశాడు. ప్రస్తుతం టెస్ట్‌ల్లో 87 సిక్స్‌లతో కొనసాగుతున్న రోహిత్ శర్మ.. న్యూజిలాండ్‌తో మూడు టెస్ట్‌ల సిరీస్‌లో మరో 13 సిక్స్‌లు బాదితే.. 100 సిక్స్‌లు కొట్టిన ఆటగాడిగా నిలుస్తాడు. ఓవరాల్‌గా ఈ ఘనతను అందుకున్న నాలుగో ప్లేయర్‌గా చరిత్రకెక్కుతాడు. బెన్ స్టోక్స్, బ్రెండన్ మెక్‌కల్లమ్, ఆడమ్ గిల్‌క్రిస్ట్ టెస్ట్‌ల్లో 100 ప్లస్ సిక్స్‌లు బాదారు. మరో ఐదు సిక్స్‌లు బాదితే భారత్ తరఫున టెస్ట్‌ల్లో అత్యధిక సిక్స్‌లు బాదిన బ్యాటర్‌గా నిలుస్తాడు. తద్వారా వీరేంద్ర సెహ్వాగ్ రికార్డ్‌ను బద్దలు కొడుతాడు. సెహ్వాగ్ 91 సిక్స్‌లతో టెస్ట్ ఫార్మాట్‌లో అత్యధిక సిక్స్‌లు బాదిన భారత బ్యాటర్‌గా కొనసాగుతున్నాడు. డబ్ల్యూటీసీ చరిత్రలో రోహిత్ శర్మ కెప్టెన్‌గా 12 విజయాలు అందించాడు. విరాట్ కోహ్లీ కెప్టెన్‌గా డబ్ల్యూటీసీలో 14 విజయాలు అందించాడు. న్యూజిలాండ్‌తో టెస్ట్ సిరీస్‌ను టీమిండియా వైట్ వాష్ చేస్తే.. రోహిత్ శర్మ.. కోహ్లీ రికార్డ్‌ను అధిగమిస్తాడు.



# తారాస్థాయికి ధరలు..

# రారెత్తిస్తున్న ధరలు.. సామాన్యుడి జీవనం అస్తవ్యస్థం!

### 9 నెలల గరిష్ఠానికి రిటైల్ ద్రవ్యోల్బణం

### సెప్టెంబర్‌లో 5.49 శాతంగా నమోదు

### టోకు ధరల సూచీ 1.84 శాతానికి

### ఎంతకీ తగ్గని ఆహారోత్పత్తుల రేట్లు

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

ధరలు తారాెత్తిస్తున్నాయి. విజృంభిస్తున్న ద్రవ్యోల్బణంతో సామాన్యుడి జీవనం అస్తవ్యస్థమైపోతున్నది. గత నెల అటు రిటైల్, ఇటు టోకు ద్రవ్యోల్బణం రెండూ పెరిగాయి మరి. సెప్టెంబర్‌లో వినియోగదారుల ధరల సూచీ (సీపీఐ) ఆధారిత చిల్లర ద్రవ్యోల్బణం 9 నెలల గరిష్ఠాన్ని తాకుతూ 5.49 శాతంగా నమోదైంది. గత ఏడాది డిసెంబర్ (5.69 శాతం) తర్వాత ఇదే అత్యధికం కావడం గమనార్హం. ఇక అంతకుముందు నెల ఆగస్టులో ఇది 3.65 శాతంగానే ఉన్నది. కానీ నెల రోజుల్లో దాదాపు 2 శాతం ఎగిసింది. నిరుడు సెప్టెంబర్‌లో 5.02 శాతంగా ఉన్నది. ఈ మేరకు సోమవారం కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన అధికారిక గణాంకాలు చెప్తున్నాయి.

### హోల్‌సేల్ రేట్లూ పైపైకే..

హోల్‌సేల్ ద్రవ్యోల్బణం (డబ్ల్యూపీఐ) కూడా పైపైకే వెళ్తున్నది. గత నెల 1.84 శాతంగా నమోదైంది. ఆహారోత్పత్తులు ప్రధానంగా కూరగాయల ప్రభావం దీనిపైనా కనిపించింది. ఆగస్టులో ఇది 1.31 శాతంగానే ఉన్నా.. నిరుడు సెప్టెంబర్‌లోనైతే మైనస్ 0.07 శాతంగా ఉండటం గమనార్హం. కాగా, దేశంలో నెలకొన్న వాతావరణ పరిస్థితులు కూడా ద్రవ్యోల్బణం పెరుగుదలకు కారణమవుతున్నాయని ఎన్ఎస్ఓ చెప్తున్నది. అలాగే నిరుడు సెప్టెంబర్‌లో తక్కువగా ఉండటం వల్ల కూడా ఈసారి ఎక్కువైందనుకోవాల్సి వస్తున్నదని అంటున్నది.

వడ్డీరేట్ల కోత ఆశలు గల్లంతే

వచ్చే ద్రవ్యసమీక్షల్లో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) వడ్డీరేట్లను తగ్గిస్తుందనుకుంటే ఈ ద్రవ్యోల్బణం గణాంకాలు ఆ అంచనాలకు గండి కొట్టాయనిపిస్తున్నది. సుదీర్ఘకాలం తర్వాత ఇటీవలి ద్రవ్యసమీక్షలో ఆర్బీఐ తమ పాలసీ వైఖరిని మార్చుకున్న విషయం తెలిసిందే. ఇన్నాళ్లూ హాకిష్ పాలసీ (అధిక వడ్డీరేట్ల విధానం)ని అవలంభించిన సెంట్రల్ బ్యాంక్.. ఇకపై తటస్థ వైఖరి (న్యూట్రల్ పాలసీ)కి మారింది. దీంతో రెపోరేటు తగ్గుతుందన్న సంకేతాలు వచ్చాయి. అయితే ఇప్పుడు రిటైల్‌తోపాటు హోల్‌సేల్ ద్రవ్యోల్బణాలు ఎగిసిపడటం ఈ ఆశలపై నీళ్లు చల్లినైట్టెంది. నిరుడు ఏప్రిల్ నుంచి రెపోరేటును 6.5 శాతం వద్దే ఆర్బీఐ కొనసాగిస్తున్నది. దీంతో వ్యక్తిగత, గృహ, వాహన తదితర రుణాలపై వడ్డీరేట్లు ఎక్కువగానే ఉంటున్నాయి. ఇది ఆయా రంగాల అమ్మకాలనూ ప్రభావితం చేస్తుండగా, దేశ ఆర్థిక వృద్ధినీ దెబ్బతీస్తున్నది. దీంతో వడ్డీరేట్లను తగ్గించాలన్న డిమాండ్లు వ్యాపార, పారిశ్రామిక వర్గాల నుంచి ఎక్కువైపోయాయి. మరి డిసెంబర్ ద్రవ్యసమీక్షలో ఆర్బీఐ నిర్ణయం ఎలా? ఉంటుందో చూడాలి.

### కూరగాయల దెబ్బ

రిటైల్ ద్రవ్యోల్బణం ఇంతలా పెరిగిపోవడానికి కారణం ఎంతకీ దిగిరాని ఆహారోత్పత్తుల ధరలే. ముఖ్యంగా కూరగాయల రేట్లు తారా స్థాయిలోనే కదలాడుతుండటం ఆందోళన కలిగిస్తున్నది. జాతీయ గణాంకాల కార్యాలయం (ఎన్ఎస్ఓ) వివరాల ప్రకారం ఆహార ద్రవ్యోల్బణం ఈ సెప్టెంబర్‌లో 9.24 శాతానికి ఎగిసింది. ఆగస్టులో 5.66 శాతమే. నిరుడు సెప్టెంబర్‌లోనూ 6.62 శాతంగానే ఉన్నది. కానీ ఈ దఫా భారీగా పెరిగిపోయింది. బహిరంగ మార్కెట్‌లో కిలో కూరగాయలు రకాన్నిబట్టి రూ.60 నుంచి 110 పలుకుతున్నాయి. టమాట రూ.100కు సమీపంలో కదలాడుతున్న సంగతి విదితమే. ఇక పప్పుధాన్యాల ధరలూ ఎక్కువగానే ఉన్నాయి. కిలో రూ.100-150 పెట్టి కొన్నాలి వస్తున్నది. వంటనూనెల రేట్లూ కిలోకు రూ.20-40 మేర పెరిగిపోయాయి.



www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక

# బిజినెస్..

# మాదీ వికెట్‌కీపర్ల బతుకే..

### మా విజయాలను మరిచి వైఫల్యాలనే ఎత్తిచూపుతారంతా

### సెంట్రల్ బ్యాంకులను చూస్తున్న తీరుపై

### ఆర్బీఐ డిప్యూటీ గవర్నర్ స్వామినాథన్ ఆవేదన

**ముంబై, అక్షిత ప్రతినిధి :**

'క్రికెట్‌లో వికెట్‌కీపర్లు, ఫుట్‌బాల్‌లో గోల్‌కీపర్లు ఎలాగో సెంట్రల్ బ్యాంకులూ అంతే. వారు సాధించే విజయాలను ఎవరూ గుర్తించరు. కానీ వైఫల్యాలను మాత్రం ఎత్తిచూపుతారంతా' అని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) డిప్యూటీ గవర్నర్లలో ఒకరైన స్వామినాథన్ జే ఒకింత నిరాశతో వ్యాఖ్యానించారు. 'సెంట్రల్ బ్యాంకింగ్ ఎట్ క్రాస్ రోడ్స్' అంశంపై జరిగిన ఆర్బీఐఏ90 ఉన్నతస్థాయి సదస్సులో స్వామినాథన్ మాట్లాడారు. గడిచిన కొన్నేండ్లలో బ్యాంకింగ్ రంగంలో, దేశ ఆర్థిక వ్యవస్థ పురోగతిలో సెంట్రల్ బ్యాంకుల పాత్ర ఎంతో పెరిగిందన్నారు. నియంత్రణ, పర్యవేక్షణ, ద్రవ్యవిధానాలతో ఆర్థిక వ్యవస్థను సెంట్రల్ బ్యాంకులే సుస్థిరం చేస్తున్నాయని చెప్పారు. ఆర్థిక రంగమే దేశానికి వెన్నెముకని, అలాంటి కీలక రంగాన్ని రకరకాల సాధనాలతో వివిధ ముప్పుల నుంచి రక్షించేది సెంట్రల్ బ్యాంకులేనని పేర్కొన్నారు. అయినప్పటికీ ఎంత శ్రమించినా సంక్షోభం సమయాల్లో ఏం చేస్తున్నారన్న ప్రశ్నలే ఎదురవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు.

### ద్రవ్యోల్బణం 4.5 శాతంగానే..

ఈ ఆర్థిక సంవత్సరం (2024-25)లో రిటైల్ ద్రవ్యోల్బణం సగటున 4.5 శాతంగానే నమోదు కావచ్చని ఆర్బీఐ డిప్యూటీ గవర్నర్లలో ఒకరైన మైఖేల్ దేబబ్రత పాత్ర ఆశాభావం కనబర్చారు. వినియోగదారుల ధరల సూచీ ఆధారిత ద్రవ్యోల్బణాన్ని 4 శాతానికి కట్టడి చేయాలని ఆర్బీఐ లక్ష్యంగా పెట్టుకున్న విషయం తెలిసిందే. దీనికి 2 శాతం తక్కువ, ఎక్కువలుండవచ్చన్న మినహాయింపులూ ఉన్నాయి.

# నేరం రుజువు... జైలు శిక్ష...జరిమానా

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

అదనపు కట్నం కోసం వేధించారని ఆరోపణలు రుజువు కావడంతో సూర్యాపేట జిల్లా పాలకీడు మండలం గుండెబోయిన గూడెంకు చెందిన ప్రథమ నిందితుడు అమరారపు శోభన్ బాబుకు 6 నెలలు జైలు, రూ.17,000లు జరిమానా విధిస్తూ బుధవారం మిర్యాలగూడ ఒకటో అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ బిఎస్ఎన్ సుమబాల తీర్పునిచ్చారు. ఇందులో నిందితులుగా ఉన్న అమరారపు మాణిక్యమ్మ, అమారారపు మురళీ, కాటేపల్లి కోటేశ్వర్రొలకు 6 నెలల జైలు, రూ.2, 000లు జరిమానా ఒక్కొకరికి విధించారు. 2018లో మిర్యాలగూడ పట్టణం సుందర్ నగర్ కు చెందిన ఆమరారపు శారద తనను అదనపు కట్నం నలుగురు మానసికంగా, శారీరకంగా వేధిస్తున్నారని ఒన్ టౌన్ పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అప్పటి సిఐ సదానాగరాజు, ఎస్ఐ రాములు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ సుధాకర్ వాదించారు. ప్రాసిక్యూషన్ కు కోర్టు పిసి పెద్దిరాజు సహకరించారు.

# అదుపుతప్పి గుంతలో పడ్డ కారు

## ఏడుగురు మృత్యువాత

**మెదక్,**

జిల్లాలోని శివంపేటలో బుధవారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఏడుగురు వ్యక్తులు మృతి చెందారు. మృతుల్లో నలుగురు మహిళలు, ఇద్దరు బాలికలు ఉన్నారు.ఉసిరికపల్లి వద్ద వేగంగా వచ్చిన ఓ కారు అదుపుతప్పి రహదారిపైన ఉన్న గుంతలో పడి గాల్లోకి ఎగిరిపడింది. దీంతో రోడ్డు పక్కనే ఉన్న చెట్టును కారు ఢీకొట్టి.. కాల్వలోకి పడింది. దీంతో కారులో ప్రయాణిస్తున్న ఏడుగురు వ్యక్తులు అక్కడిక్కడే ప్రాణాలు కోల్పోయారు. డ్రైవర్ తీవ్ర గాయాల పాలయ్యారు. ఉసిరికపల్లి నుంచి వెల్దుర్తి వరకు రహదారి విస్తరణ పనులు కొనసాగుతున్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకున్నారు. మృతదేహాలను స్వాధీనం చేసుకుని, కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్న డ్రైవర్‌ను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతులను పాముబండ తండా, రత్నాపూర్, తాళ్లపల్లి వాసులుగా గుర్తించారు. ఈ ప్రమాదంలో కారు నుజ్జునుజ్జు అయింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# గుర్ల మండలంలో అతిసారకు నలుగురు మృతి

**విజయనగరం,**

విజయనగరం జిల్లా, గుర్ల మండల కేంద్రంలో అతిసార విజృంభిస్తున్నది. గడిచిన 24 గంటల్లో 200 మందికి పైగా అస్వస్థతకు గురయ్యారు, ఇప్పటికే నలుగురు మృతి చెందారు. మరో 8 మంది పరిస్థితి విషమంగా ఉంది. వీరంతా విశాఖపట్నం కేజీహెచ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రస్తుతం 85 మంది వరకు విజయనగరం ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. గొర్ల ప్రభుత్వ హైస్కూల్‌లో ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేశారు. అక్కడే 100 మందికి పైగా చికిత్స పొందుతున్నారు. చంపావతి నది నీరు కలుషితం కావడమే కారణమని అధికారులు అభిప్రాయపడుతున్నారు.

# తీరం వైపు దూసుకొస్తున్న తీవ్ర వాయుగుండం

## దక్షిణ కోస్తా, రాయలసీమలో భారీ నుంచి అతి భారీ వర్షాలు

**అమరావతి,**

బంగాళాఖాతంలో వాయుగుండం తీవ్రంగా మారి తీరంవైపు దూసుకొస్తోంది. ఇది నెల్లూరు–పుదుచ్చేరి మధ్య గురువారం తీరం దాటే అవకాశం ఉంది. దీని ప్రభావంతో దక్షిణ కోస్తా, రాయలసీమలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి. నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం 15 కి.మీ వేగంతో దూసుకొస్తోంది. దీని ప్రభావంతో ఇప్పటికే దక్షిణకోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయి. చెన్నైకి 280 కిలోమీటర్లు, పుదుచ్చేరికి 320 కిలోమీటర్లు.. నెల్లూరుకు 370 కిలోమీటర్ల దూరంలో వాయుగుండం కేంద్రీకృతమై ఉందని వాతావరణశాఖ తెలిపింది. పశ్చిమ వాయవ్య దిశగా 15 కిలోమీటర్ల వేగంతో కదులుతోందని ప్రకటించింది. దీని ప్రభావంతో దక్షిణకోస్తా, రాయలసీమలోని కొన్ని చోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, వైఎస్ఆర్ జిల్లాల్లో ఆకస్మిక వరదలు వచ్చే అవకాశం ఉందని, లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరించింది. పెన్నా పరివాహక ప్రాంత ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. సహాయక చర్యల కోసం జిల్లాల్లో 5 ఎస్డీఆఆర్ఎఫ్, 2 ఎన్డీఆర్ఎఫ్ బృందాలను అధికారులు సిద్ధంగా ఉంచారు. అవసరమైన చోట పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు సన్నద్ధమవుతున్నారు.కొన్ని ప్రాంతాల్లో ఆకస్మిక వరదలు వచ్చే అవకాశం ఉందని ఐఎండీ హెచ్చరించింది. గరిష్ఠంగా గంటకు 60 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, వైఎస్ఆర్ జిల్లాల్లో ఆకస్మిక వరదలు వచ్చే అవకాశం ఉందని, లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరించింది. పెన్నా పరివాహక ప్రాంత ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. సహాయక చర్యల కోసం జిల్లాల్లో 5 ఎస్డీఆఆర్ఎఫ్, 2 ఎన్డీఆర్ఎఫ్ బఅందాలను అధికారులు సిద్ధంగా ఉంచారు. అవసరమైన చోట పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

# వర్షాలతో వరి, టమోటా పంటలకు దెబ్బ

**చిత్తూరు,**

చిత్తూరు జిల్లా సోమల మండలంలో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా మండలంలోని రైతులకు టమోటా, వరి, వేరుశనగ పంటలకు తీవ్ర నష్టం వాటిల్లుతోంది. వరిపైరు వర్షం కారణంగా నేలకొరిగింది. వేరుశనగ విత్తనాలు మొలకలు వచ్చి పనికిరాకుండా పోతున్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారు. టమోటా పంటలలో నీరు నిలిచిపోయి కాయలకు ప్రాంతాలుబడి నష్టం కలుగుతోందని అంటున్నారు. తమకు కలిగిన నష్టానికి ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

# జ్ఞానం వైపా అజ్ఞానం వైపా యువత మేలుకో

- ప్రజాస్వామ్య దేశంలో కులమత బేధం..
- నాగరికతలో మత భేదాలు ఉన్నాయా?
- కులమత బేధాలు ఉంటే స్వాతంత్రం వచ్చేదా !
- స్వాతంత్ర త్యాగమూర్తులు ఎందరో..

**అక్షిత ప్రతినిధి:ఆర్మూర్,**




భారతదేశంలో పుట్టడం మనకెంతో గర్వకారణం భారతదేశం 1947 లో స్వాతంత్రం సంపాదించుకుంది, స్వాతంత్ర పోరాటంలో కుల మత భేద తారతమ్యత లేకుండా భారతదేశంలో పుట్టిన పౌరులందరూ స్వాతంత్ర పోరాటంలో పోరాడి అమరులై భారతదేశ చరిత్రలో ఒక మైలురాయిగా నిలబడింది ప్రజాస్వామ్యం పరిపాలన దేశం భౌగోళికంగా విస్తరించింది అప్పుడు ఏ మతం కులం విభేదం లేని లేదు ప్రతి ఒక్కరు స్వాతంత్రం కోసం పోరాటం చేయడమే వారి ధ్యేయం అలాంటి త్యాగాలు చేసి త్యాగాలు చేసి అమరులై మనకిచ్చిన స్వాతంత్రాన్ని మనం మన దేశంలో ఏ విధంగా ఉపయోగించుకుంటున్నాము కాస్త ఆలోచించి అడుగు వేయండి యువత మేలుకో. ఆర్మూర్ లో ఈమధ్య మనుషుల మధ్య మత విద్వేషాలు పుట్టుకొస్తున్నాయి.ఆర్మూర్ అంటే అంటరానితనం అసలే ఉండదు.మతకల్లోలం మదిలోకి రాదు కులం జాడ అసలే కనిపించదు ఏ దేవుడైనా ఎ దైవం అయిన మానవాళి మంచితనం కోసమే ప్రశాంతమైన వాతావరణం పరిమళించే మంచితనంలోఉండే ఆర్మూరు ఇప్పుడు విద్వేషాల మధ్య ఊగిసలాడుతోంది ప్రజాస్వామ్య దేశంలో ప్రజలంతా భారత రాజ్యాంగం చూపిన మార్గం ప్రకారం నడుచుకోవాలి పరిపాలన అయినా చట్టాలైన రాజ్యాంగ ధర్మాసనం అనేది ఒకటి ఉంటుందని ప్రజలు తెలుసుకోవాలి ఎన్నికలవేళ అందరూ నా వారే అనే మాటలు.ఎన్నికలయ్యాక కొందరే నా వారు. ఏంటి ఈ లాజిక్. ఓటు ప్రజాస్వామ్య హక్కు హిందూ,ముస్లిం,క్రిస్టియన్, సిక్, మతాలు వారు అన్ని కులాల వారు ఓటు వేయడంతోనే ప్రజాస్వామ్య బద్ధకంగా గెలుపు అనేది ఉంటుంది దానిని మరిచిన కొందరు. మనుషుల మధ్య మత విద్వేషాలను కొడుతున్నారు.స్వాతంత్ర దేశంలో మనిషికి ఆయన ఇష్ట రీతిగాజీవించే హక్కుఉంది మతం మారే హక్కు ఉంది ఇతరుల ఇష్ట ఇష్టాలను మనము అడ్డుకోలేము వ్యతిరేక పనులు చేస్తే ప్రతి ఒక్కరికి చట్టం,భారత రాజ్యాంగ ధర్మాసనం ఉంది, యువత మేలుకో జ్ఞానం వైపా అజ్ఞానం వైప తేల్చుకో మీ విలువైన భవిష్యత్తు కుల మతాల మధ్య నలిగిపోకుండా కాపాడుకో మీ వెనక దేశం మీ రాష్ట్రం మీ కుటుంబం మీ పైనే ఆధారపడి ఉందని మర్చిపోకు ఈ దేశ భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉంది యువత అది మర్చిపోకు జైహింద్,

# జిల్లాలో ట్రాఫిక్ రద్దీ నివారణకు ట్రాఫిక్ టాస్క్ ఫోర్స్ బైక్స్







**సంగారెడ్డి అక్టోబర్ 16 అక్షిత బ్యూరో:**

జిల్లాలో ట్రాఫిక్ రద్దీని నివారించడానికి, అత్యవసర సమయంలో త్వరితగతిన స్పందించడానికి అధునాతన సాంకేతికత కలిగిన 10 ట్రాఫిక్ టాస్క్ ఫోర్స్ బైక్ లను వైద్య ఆరోగ్య శాఖ సి.దామోదర రాజనర్సింహ ప్రారంభించారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సొసైటీ ఫర్ సంగారెడ్డి సెక్యూరిటీ కౌన్సిల్" మరియు గ్లాండ్ ఫార్మా ఆధ్వర్యంలో ట్రాఫిక్ టాస్క్ ఫోర్స్ బైక్ లను ప్రారంభించుకోవడం అభినందనీయమని, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని చేపట్టి ఈ సొసైటీ ద్వారా జిల్లా ప్రజలకు సహాయ సహకారాలు అందించాలని అన్నారు. ఈ ట్రాఫిక్ టాస్క్ ఫోర్స్ బైక్స్ పటాన్ చెర్వు, సంగారెడ్డి , జహీరాబాద్ వంటి ప్రధాన పట్టణాలలో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ, ట్రాఫిక్ సమస్యను నియంత్రించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన సొసైటీ ఫర్ సంగారెడ్డి సెక్యూరిటీ కౌన్సిల్ చైర్మెన్, జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్, జనరల్ సెక్రెటరీ సత్యనారాయణ గ్లాండ్ ఫార్మా మేనేజింగ్ ట్రస్ట్ రఘురమణ ను మంత్రి సన్మానించారు. జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ మాట్లాడుతూ, సంగారెడ్డి జిల్లా ప్రజల రక్షణ, పరిశ్రమల భద్రత దృష్ట్యా పోలీసు శాఖ మరియు పరిశ్రమల సమన్వయంతో "సొసైటీ ఫర్ సంగారెడ్డి సెక్యూరిటీ కౌన్సిల్" ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సొసైటీ ద్వారా పరిశ్రమలలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగుల భద్రత కొరకు న్యూలాండ్ పరిశ్రమ సహకారంతో గత నెలలో "షీ–షట్లర్" బస్సును ప్రారంభించడం జరిగిందన్నారు. మైగ్రేట్ లేబర్స్ పిల్లలకు, శారీరక అంగవైకల్యం ఉన్న వారికి ప్రత్యేక విధానం ద్వారా విద్యను అందించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ప్రధాన పట్టణాలలో ట్రాఫిక్ రద్దీని నివారించడానికి ట్రాఫిక్ టాస్క్ ఫోర్స్ బైక్ లను ప్రారంభించడం జరిగిందని, ఈ బైక్ లలో సిబ్బంది నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ ట్రాఫిక్ రద్దీని నియంత్రించడం జరుగుతుందని అన్నారు. అత్యవసర సమయంలో సమాచారం అందిన వెంటనే స్పందించి ఘటనా స్థలానికి చేరుకొని ప్రథమ చికిత్స అందించేందుకు వీలుగా ఫస్ట్ ఎయిడ్ కిట్ అందుబాటులో ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ ఎంపీ సురేష్ షట్కర్, చైర్మన్ నిర్మలాజగ్గారెడ్డి, జనరల్ సెక్రెటరీ సత్యనారాయణ, ట్రెజరర్ రమణారెడ్డి, మెంబర్స్ ఆనంద్ రావ్, రమేష్, ఎ.వి. రావ్, రంజిత్ కిరణ్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్స్ సుమన్, లాలూ నాయక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# చౌటుప్పల్ విద్యుత్ శాఖ నూతన డిఈ గా మల్లికార్జున గౌడ్

- సన్మానం చేసిన ఎస్సీ ఎస్టీ చౌటుప్పల్ డివిజన్ నాయకులు

**యాదాద్రి భువనగిరి అక్షిత బ్యూరో**

చౌటుప్పల్ విద్యుత్ శాఖ డివిజన్ కార్యాలయంలో నూతన డిఈ గా మల్లికార్జున గౌడ్ బాధ్యతలు చేపట్టారు. నూతనంగా వచ్చిన మల్లికార్జున గౌడ్ ని ఎస్సీ ఎస్టీ చౌటుప్పల్ డివిజన్ కమిటీ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట ఏడి శ్రీకాంత్, చౌటుప్పల్ డివిజన్ అధ్యక్షులు చింతపెల్లి సూర్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ముత్యాల బిక్షపతి,యునియన్ జిల్లా నాయకులు లక్ష్మీ నరసింహ, సోమయ్య,డివిజన్ వర్కింగ్ ప్రిసిడెంట్ బోదుల జంగయ్య, కార్యదర్శి కె నర్సింహా, కోశాధికారి మచ్చ లింగం, మహిళ ప్రతినిధి కట్ట కృష్ణవేణి, చౌటుప్పల్ సబ్ డివిజన్ నాయకులు చుక్క భాస్కర్, చౌటుప్పల్ సెక్షన్ నాయకులు బొమ్మ కిరణ్, పోచంపల్లి సెక్షన్ నాయకులు లీడర్ బాబు, నర్సింహా, శ్రీను, బిక్షం, యాదగిరి, ముత్యాల మహేష్, శ్రవణ్, రామానుజం తదితరులు పాల్గొన్నారు



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA




# సుశాంత్ ఇంటిని కొనేసిన ఆదాశర్మ

## పబ్లిసిటీ కోసమే అన్న విమర్శలను తోసిపుచ్చిన నటి

బాలీవుడ్ నటుడు సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ ఇంటిని నటి అదాశర్మ కొనుగోలు చేసిన తరవాత ఆ ఇంటిని రీమోడలింగ్ చేసి ఇటీవలే కుటుంబంతో సహా అక్కడికి షిఫ్ట్ అయ్యారు. అయితే.. ఆమె పబ్లిసిటీ కోసమే ఇలా చేస్తున్నారని కొందరు ఆరోపణలు చేస్తున్నారు. తాజాగా వీటిపై అదా స్పందించారు. ఒక నటిగా తనకు చేయాల్సిన పనులు చాలా ఉన్నాయని ఇలాంటివాటిని పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. అలాగే ఆ ఇంటిని ఉద్దేశించి ఆసక్తికర కామెంట్స్ చేశారు. 'మన జీవితంలో చేయాల్సిన పనులు చాలా ఉంటాయి. అభిప్రాయాలు తెలపడానికి మన దేశంలో పూర్తి హక్కు ఉంటుంది. నేను ఈ ఇంటిని కొనుగోలు చేయడంపై కూడా ఎవరి అభిప్రాయాలు వాళ్లు వెల్లడించారు. 'నేను మంచి వ్యక్తిని' అని రుజువు చేసుకోవాల్సిన అవసరం లేదు. నాకు చేయాలనిపించినది నేను చేశా. నా కోసం ఎవరూ మారకూడదని నేను అనుకుంటాను. అదే రూల్ ఇతరులకు వర్తిస్తుంది. వారి కోసం నేను నా పద్ధతిని మార్చుకోను' అని చెప్పారు. ఇక సుశాంత్ ఇంటి గురించి మాట్లాడుతూ.. 'నాకు ఈ ఇల్లు ఎంతో నచ్చింది. మా అమ్మ, అమ్మమ్మతో కలిసి ఇక్కడ ఉంటున్నాను. ఈ ఇంట్లో ఏదో తెలియని శక్తి ఉంది' అని తెలిపారు.






# కొత్త సినిమాను ప్రారంభించిన సాయిదుర్గా తేజ్

వైవిధ్యమైన కథలు ఎంచుకునే హీరోల్లో సాయి దుర్గా తేజ్ ఒకరు. 'విరూపాక్ష', 'బ్రో' తర్వాత ఇప్పుడు మరో ఆసక్తికరమైన కథతో ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమయ్యారు. ఈ యంగ్ హీరో పుట్టినరోజు సందర్భంగా మంగళవారం కొత్త సినిమాను ప్రకటించారు. ఎస్‌డిటి18 వర్కింగ్ టైటిల్‌తో ఇది తెరకెక్కనుంది. ఈ విషయాన్ని తెలుపుతూ చిత్రబృందం ఓ మేకింగ్ వీడియోను విడుదల చేసింది. 'హనుమాన్' వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాలను నిర్మించిన కె నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ చిత్రంతో రోహిత్ కేపీ దర్శకుడిగా పరిచయం కానున్నారు. 'ధైర్యాన్నే తన కవచంగా, ఆశనే ఆయుధంగా చేసుకున్న ఈ వ్యక్తి అందరికోసం నిలబడతాడు. ఇది కేవలం ప్రారంభం మాత్రమే' అనే క్యాప్షన్‌తో ఓ వీడియోను విడుదల చేస్తూ చిత్రబృందం సాయి దుర్గా తేజ్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపింది.



# టెంపుల్ ట్రెజరీ ఆధారంగా నాగబంధం

'పెదకాపు' చిత్రంతో పరిచయమైన విరాట్‌కర్ణ కథానాయకుడిగా తెరకెక్కుతున్న చిత్రం 'నాగబంధం: ది సీక్రెట్ ట్రెజర్'. నభా నటేశ్ కథానాయిక. అభిషేక్ నామా దర్శకత్వం వహిస్తున్నారు. అభిషేక్ పిక్చర్స్, తారక్ సినిమాస్ సంస్థలతో కలిసి ఎన్.ఐ.కె.స్టూడియోస్ పతాకంపై కిశోర్ అన్నపురెడ్డి నిర్మిస్తున్నారు. లక్ష్మీ ఐరా, దేవాన్ష్ నామా సమర్పకులు. ఈ సినిమా ప్రారంభోత్సవం హైదరాబాద్‌లో జరిగింది. అగ్ర కథానాయకుడు చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరై ముహూర్తపు సన్నివేశానికి క్లాప్‌నిచ్చారు. మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ కెమెరా స్విచ్చాన్ చేశారు. దర్శకుడు అజయ్ భూపతి గౌరవ దర్శకత్వం వహించారు. ఏషియన్ సునీల్ చిత్రబృందానికి స్క్రిప్ట్‌ని అందజేశారు. తిరువనంతపురంలోని పద్మనాభ స్వామి ఆలయంలో నిధి, పూరి జగన్నాథ ఆలయంలో రత్న భాండాగారాన్ని తెరిచిన తర్వాత గుప్తనిధుల అంశం చర్చనీయాంశంగా మారింది.

# ఇడ్లీ కొట్టుతో వస్తోన్న నిత్యామీనన్



ఎంచుకునే ప్రతి పాత్రలోనూ తన సహజమైన నటనతో సినీప్రియుల్ని మెప్పిస్తుంటుంది అందాల తార నిత్యామేనన్. ఇటీవలే ఉత్తమ నటిగా జాతీయ అవార్డును సొంతం చేసుకున్న ఈమె.. తమిళ కథానాయకుడు ధనుష్‌తో కలిసి 'ఇడ్లీ కడై'(ఇడ్లీ కొట్టు) అనే చిత్రంలో నటిస్తున్నట్లు కొన్ని రోజులుగా వార్తలు వస్తోన్న సంగతి తెలిసిందే. తాజాగా ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటిస్తూ.. 'కొత్త ప్రకటన.. కొత్త ప్రయాణం... 'ఇడ్లీకడై' అనే వ్యాఖ్యతో సామాజిక మాధ్యమాల వేదికగా ఓ ఫొటోను పంచుకుంది నిత్య. ఇప్పటికే చిత్రీకరణ ప్రారంభమైనట్లు చిత్రవర్గాలు తెలిపాయి. గ్రామీణ నేపథ్యంలో రూపొందుతున్న ఈ చిత్రాన్ని ధనుష్ తెరకెక్కిస్తున్నారు. డాన్ పిక్చర్స్ సంస్థ నిర్మిస్తున్న ఈ చిత్రంలో ప్రకాశ్‌రాజ్, షాలినీ పాండే తదితరులు నటిస్తున్నారు. 'తిరు' చిత్రంలో స్నేహితులుగా కనిపించి అభిమానుల్ని అలరించిన ధనుష్, నిత్య.. మరి ఈసారి తెరపై ఎలాంటి మ్యాజిక్ సృష్టిస్తారో తెలియాలంటే కొన్ని రోజులు వేచి చూడాల్సిందే.



# వాళై చిత్రంతో అద్భుత నటన

## దర్శకుడి ప్రతిభ అంటున్న నటి నిఖిలా విమల్

తాను ఒక పరికరాన్ని మాత్రమేనని, దర్శకుడు తనకు నచ్చిన రీతిలో మలచుకున్నారని హీరోయిన్ నిఖిలా విమల్ అన్నారు. మారి సెల్వరాజ్ దర్శకత్వంలో ఆయన స్వీయ జీవిత చరిత్ర ఆధారంగా తెరకెక్కిన చిత్రం 'వాళై'ఇటీవల విడుదలై ఘన విజయం సాధించింది. ఈ సినిమాలో పూంగొడి టీచర్‌గా కీలక పాత్రలో నటించి ప్రేక్షకులను మెప్పించిన నిఖిలా విమల్ చిత్రంలో నటించిన తన అనుభవం, పూంగొడి టీచర్ పాత్రను దర్శకుడు మలిచిన తీరు వర్ణించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 'వాళై' సినిమాలో నటించే అవకాశం రావడం గొప్ప విషయం. ఆ పాత్రకు తగినట్టుగా దర్శకుడు నన్ను మలుచు కున్నారన్నారు. నేను ఒక పరికరాన్ని మాత్రమే. 'కర్ణన్' చిత్రంలో హీరోయిన్ రజీషా విజయన్ పాత్రకు డబ్బింగ్ చెప్పడానికి చెన్నైకి రాగా ఆ సమయంలోనే 'వాళై'చిత్రం గురించి దర్శకుడు చెప్పారు. చెప్పిన మాట ప్రకారం చిత్రాన్ని నిర్మించి, అందులో నా కెరీర్‌లో నిలిచిపోయే పాత్రను ఇచ్చిన దర్శకుడికి రుణపడి ఉంటాను' అని పేర్కొన్నారు.



# కాంగ్రెస్ పాలనపై కిషన్ రెడ్డి వాఖ్యలు హాస్యాస్పదం

## -కాంగ్రెస్ నేత పరికపల్లి శ్రీనివాస్ గౌడ్



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి పాలన పట్ల ప్రజలు పూర్తి విశ్వాసంతో ఉన్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పరికపల్లి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. అస్తవ్యస్తంగా కాంగ్రెస్ పాలన అంటూ వరంగల్ లో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడిన తీరును ఆయన ఖండించారు. ప్రజాపాలన క్రేజ్ ను జీర్ణించుకోలేక కిషన్ రెడ్డి కాంగ్రెస్ పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పాలనపై మాట్లాడే నైతిక హక్కు బిజెపికి లేదని స్పష్టం చేశారు. విభజన హామీలను పక్కన పెట్టి కేంద్ర బడ్జెట్లో తెలంగాణ కు అన్యాయం చేసినప్పుడు నోరు విప్పని కిషన్ రెడ్డి ఇప్పుడు కాంగ్రెస్ ను విమర్శించడం దయ్యాలు వేదాలు వల్లించినట్లుందని పరికపల్లి శ్రీనివాస్ గౌడ్ చురకలంటించారు.

# బ్యాంక్ ఋణాలపై అవగాహన సదస్సు



**కమలాపూర్ అక్షిత ప్రతినిధి**

హనుమకొండ జిల్లా హుజరాబాద్ నియోజకవర్గం కమలాపూర్ మండల కేంద్రంలోని బుధవారం రోజున తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మర్రిపల్లిగూడెం శాఖ ఆధ్వర్యంలో బ్యాంక్ ఋణాలు,ఫిక్స్ డిపాజిట్ల పై ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు.పి.ఎమ్.ఇ.జి.పి,హౌం లోన్స్,అగ్రి లోన్స్,బిజినెస్ లోన్స్ డిపాజిట్లు,సైబర్ బారిన పడకుండా జాగ్రత్తలు,బ్యాంక్ అందించే సేవలపై వివరించారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ అవదేశ్ కుమార్,ఫిల్డ్ ఆఫీసర్ అనుష, కమలాపూర్ బ్రాంచ్ మేనేజర్ సాయి హర్షిత, సిరిసేడు మేనేజర్ జవహర్,జమ్మికుంటఏ.ఎమ్.ఎచ్.మేనేజర్ రాము,ఖాతాదారులు ,గ్రామస్తులు, బ్యాంక్ సిబ్బంది,తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..........

# మనస్థాపానికి గుర్రై వివాహిత ఆత్మహత్య

**చేర్యాల అక్టోబర్ 16 అక్షిత ప్రతినిధి:**



చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామానికి చెందిన పెంటపర్తి సౌమ్య (22) మనస్థాపానికి గుర్రై పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన ఆకునూరు గ్రామంలో చోటుచేసుకుంది. మృతురాలి తల్లిదండ్రులు పోలీసులకు తెలిపిన వివరాల ప్రకారం. హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం క్యాతంపల్లి గ్రామానికి చెందిన ముక్కెర మంజుల-రాంరెడ్డి దంపతుల కుమార్తె సౌమ్యను సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం ఆకునూరు గ్రామానికి చెందిన పెంటపర్తి పద్మ- శ్రీనివాస్ రెడ్డి ల కుమారుడు శ్రవణ్ కు ఇచ్చి గత నాలుగు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. మొన్న జరిగిన బతుకమ్మ పండుగ ముందు వృతురాలి తండ్రి రామ్ రెడ్డి అల్లుడు శ్రవణ్ కు ఫోన్ చేసి నా కూతురిని మా ఇంటికి పంపించకు మా భార్య భర్తల మధ్య గొడవలు జరుగుతున్నాయని మాట్లాడినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. తన కూతురును అల్లుడు పండుగకు పంపించకపోవడంతో మనస్థాపానికి గుర్రై మంగళవారం ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడగా, గమనించిన కుటుంబ సభ్యులు సిద్దిపేటలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ అదే రోజు నా కూతురు మరణించిందని, మృతురాలికి భర్త, కుమార్తె ఉన్నారని తెలిపారు.మృతురాలి తల్లి మంజుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చేర్యాల ఎస్సై నీరేష్ తెలిపారు.

# ఎస్సైను వెంటనే సస్పెండ్ చేయాలి అని డిమాండ్ చేస్తున్న దళిత సంఘాలు

అక్షిత న్యూస్ అనంతగిరి

మండల కేంద్రంలో ఈ నెల 12.10.2024. న అనంతగిరి జిల్లా పరిషత్ హై స్కూల్ నందు కొండ్రు దయ(16) మైనర్ ఆడుకుంటుండగా బీసీ కాలనీకి చెందిన గాథం అభి గాదం వినయ్ గాదం రాజా తో పాటు మరికొందరు దాడి చేశారు ఈ దాడి విషయం తెలుసుకొని అతని సోదరులు కొండ్రు అజిత్ కొండ్రు రాకేష్ కొండ్రు భాస్కర్ దార్ల బాలు రాగానే వారిపై తీవ్రమైన దాడి చేసి విచక్షణ రహితంగా దాడికి పాల్పడి మాదిగ నా కొడకల్లారా మీ ఇల్లు ఎక్కడ మా ఇల్లు ఎక్కడ అంటూ స్కూల్ దగ్గర పని ఏంటి రా అంటూ బీసీ కాలనీకి చెందిన పైన తెలిపిన గాదం అభి గాదం వినయ్ గాదం రాజా తో పాటు మరికొందరు పాత కక్షలు మనసులో పెట్టుకొని చేతికి అందిన కర్రలతో, రాళ్లతో దాడి చేయగా భాస్కర్ కు తలకు బలమైన రక్తపు గాయం తగిలింది ఈ విషయం బయటికి పొక్కితే మాపై కేసు నమోదు చేస్తారని భయపడిన వారు ఎస్సీ యువకులపైనే మహిళతో ఫిర్యాదు చేయించి కేసు అక్రమంగా బనాయించారు. కొండ్రు అజిత్ అనే వ్యక్తి పోలీస్ స్టేషన్లో దాడి చేసిన వారిపై ఫిర్యాదు చేసిన వారిపై కేసు నమోదు చేయకుండా ఎస్ఐ ఒకవైపు కొమ్ము కాస్తున్నాడు. ఈ విషయం డిఎస్పి కి తెలియపరిచిన ఎలాంటి స్పందన లేకపోవడంతో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి ఇకనైనా పై అధికారులు స్పందించి పైన తెలిపిన వారిపై అట్రాసిటీ , పోక్సో చట్టాల కింద కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఎస్సీలు ఇచ్చిన ఫిర్యాదును పక్కనపెట్టి ఎస్సీ లపై వివక్ష చూపిన ఎస్సైని కూడా విధుల నుంచి సస్పెండ్ చేసి విచారం జరిపించి అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. బాధితులు కొండ్రు దయ కొండ్రు అజిత్ కొండ్రు రాకేష్ కొండు భాస్కర్ దార్ల బాలు బొడ్డు కుటుంబరావు చిన్నం వెంకటేశ్వర్లు నకిరికంటి కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో సీఎం కప్ ర్యాలీ...







## జిల్లాకి చేరిన క్రీడా జ్యోతికి స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా...

## జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి...

## డి.సి.పి.రాజమహేంద్ర నాయక్, మున్సిపల్ కమిషనర్ పోకల జమున....

## యశ్వంత్ పూర్ ఎల్లమ్మగుడి నుండి జనగాం చౌరస్తా వరకు జరిగిన ర్యాలీ....

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోతున్న సీఎం కప్ - 2024 కి సంబందించిన క్రీడా జ్యోతికి జిల్లా లో ఘన స్వాగతం పలికి...జెండా ఊపి కలెక్టర్, శాసనసభ్యులు, డీసీపీ తదితరులు ర్యాలీని ప్రారంభించారు.సీఎం కప్ పోటిల్లో యువత అత్యధిక సంఖ్యలో పాల్గొని...ప్రతిభను కనబర్చే విధంగా క్రీడాకారులలో ఉత్సాహాన్ని, స్ఫూర్తి నింపేలా క్రీడా జ్యోతి తో ర్యాలీ జరిగింది.యశ్వంతాపూర్ బ్రిడ్జి వద్ద ఉన్న ఎల్లమ్మగుడి నుండి జనగామ చౌరస్తా వరకు ఈ క్రీడాజ్యోతి ర్యాలీ లో క్రీడాకారులు పాల్గొనగా భారీ ఎత్తున ర్యాలీ కొనసాగింది.అనంతరం చౌరస్తా వద్ద జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ...క్రీడల వలన శారీరక ఆరోగ్యంతో పాటు, మానసికంగా దృఢంగా ఉంటామన్నారు.ప్రజల్లో అవగాహన కల్పించి పట్టణ, గ్రామీణ ప్రాంతాల నుంచి ఎక్కువగా క్రీడాకారులు సీఎం కప్ పోటిల్లో పాల్గొనేలా చేయడమే ఈ ర్యాలీ ముఖ్య ఉద్దేశమన్నారు.జనగాం జిల్లా లో క్రీడాకారులు చాలా మంది ఉన్నారని...ఈ పోటీలలో జిల్లా కీర్తిని ఇనుమడింప చేయాలని, క్రీడాజ్యోతి తో ర్యాలీని నిర్వహించిన నిర్వాహకులను,పాల్గొన్న ప్రతీ ఒక్కరిని ప్రత్యేకంగా అభినందిస్తూ... రాష్ట్ర స్థాయిలో జరిగే క్రీడలలో మన జిల్లా క్రీడాకారులు విజయం సాధించాలని కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కొమరయ్య, ఏ.సి.పి. పార్థసారథి, జిల్లా యువజన, క్రీడల అధికారి బి.వెంకటరెడ్డి, కార్మిక శాఖ అధికారి కుమారస్వామి, జిల్లాలోని క్రీడాకారులు, యువత, క్రీడా సంఘాల సభ్యులు, వ్యాయామ ఉపాధ్యాయులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, టి.ఎస్.ఎస్. కళాకారులు పాల్గొన్నారు.

# మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

## ఐద్వా ప్రధాన కార్యదర్శి ప్రభావతి


**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**






మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ చేశాకే స్థానిక సంస్థల ఎన్నికలకు పోవాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి డిమాండ్ చేశారు. బుధవారం ఐద్వా కార్యాలయంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) పట్టణ, మండల కమిటీ మహాసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పించిన తర్వాత ఎన్నికలు జరపాలని కోరారు.మహిళా భరోసా 2,500 రూపాయలు అమలు చేయాలని, బస్సుల సంఖ్య పెంచాలని, డ్వాక్రా గ్రూపులకు వడ్డీ లేని రుణాలు ఇవ్వాలన్నారు. మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమవుతున్నాయని ఆరోపించారు. మహిళా రక్షణ కోసం ప్రత్యేక చట్టాలు తీసుకురావాలన్నారు. కేరళ తరహా రేషన్ షాప్ ల ద్వారా 14 రకాల నిత్యావసర వస్తువులను తెలంగాణలో కూడా రేషన్ షాపుల ద్వారా అందించాలన్నారు. జిల్లా అధ్యక్షులు పోలేబొయిన వరలక్ష్మి మాట్లాడుతూ మహిళల పట్ల కేంద్రం ప్రభుత్వాలు చిన్నచూపు చూస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. అనంతరం మిర్యాలగూడ పట్టణ ఒన్ పట్టణ అధ్యక్షులుగా కొంపెల్లి కౌసల్య, కార్యదర్శిగా మనుల అరుణ. టూ టౌన్ అధ్యక్షులుగా కంచర్ల ఉర్మిల కార్యదర్శిగా పాదూరు గోవర్ధన, మండల అధ్యక్షులుగా ధరావత్ మంగ, కార్యదర్శిగా చెన్నగొని సైదమ్మలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో సీనియర్ నాయకురాలు గాదె పద్మ, మాధవి, పద్మ, అరుణ, నాగమణి, పూలమ్మ నాగమణి, కలమ్మ. మనెమ్మ. మున్ని, చాందిని, లక్ష్మి, నిర్మల, లక్ష్మీ దేవమ్మ. పల్లవి, హుస్సేనా, జానమ్మ, లక్ష్మమ్మ పాల్గొన్నారు.

# ప్రాజెక్టులు పూర్తి చేసి రైతులకు బహుమతిగా ఇవ్వాలి ..ఎమ్మెల్యే బిఎల్ఆర్



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

హైదరాబాద్ లో రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం జరిగిన నీటిపారుదల శాఖ ఉన్నత అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ మిర్యాలగూడ నియోజక వర్గంలో నూతనంగా ప్రారంభించిన దున్నపోతు గండి ప్రాజెక్టు, బొత్తల పాలెం - వాడపల్లి ఎత్తిపోతలు, వీర్లపాలెం ఎత్తిపోతలు,తోపుచర్ల ఎత్తి పోతల, కేశవపురం - కొండ్రపోల్ ఎత్తిపోతల పథకం చిట్యాల, నడిగడ్డ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీల గురించి అధికారులతో కలసి చర్చించారు.ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేసి మిర్యాలగూడ నియోజక వర్గ రైతులకు బహుమతిగా అందించాలని మంత్రిని అధికారులను కోరారు. సమావేశంలో జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు..



# కొమరం భీమ్ వర్ధంతి వారోత్సవాలు జయప్రదం చేయండి

## ఆదివాసి సేన ములుగు జిల్లా అధ్యక్షులు పోలేబోయిన ఆదినారాయణ

**ములుగు, అక్షిత బ్యూరో**



అక్టోబర్ 17 న ఆశ్వయుజ శుద్ధ పౌర్ణమి రోజున వీరమరణం పొందిన ఆదివాసీ పోరాట యోధుడు జల్ జంగిల్ జమీన్ కోసం పోరాటం చేసిఆదివాసీ హక్కుల, చట్టాల కొరకు నిజాం నిరంకుశ పాలనను, వారి సైన్యాన్ని గడగడ లాడించిన అమరజీవి ఆదివాసీల ఆశాజ్యోతి "కొమరం భీం" వర్ధంతిని ప్రతి ఆదివాసిగూడెంలో ప్రతి మండల, జిల్లా కేంద్రాలలో అన్ని ఆదివాసిసంఘాలు 84 వ వర్ధంతి వారోత్సవాలు ఘనంగా నిర్వహించి, విజయవంతం చేయాలని కోరుతూ బుధవారం ఆదివాసి సేన జిల్లా అధ్యక్షులు పోలెబోయిన ఆదినారాయణ పిలుపునిచ్చారు.

# మూఢనమ్మకాలను నమ్మవద్దు ..ఎస్ఐ నిరేష్

చేర్యాల అక్టోబర్ 16 అక్షిత ప్రతినిధి: చేర్యాల పోలీస్ స్టేషన్ పరిధిలోని ముస్త్యాల గ్రామంలో మూఢనమ్మకాలపై మరియు మత్తు పదార్థాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చేర్యాల ఎస్ఐ నీరేష్ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి పోలీస్ కళాబృందం వారిచే ప్రజలను చైతన్యపరిచే విధంగా కనువిప్పు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్సై ప్రజలు మూఢనమ్మకాలను నమ్మవద్దని, సైబర్ నేరల పట్ల అప్రమత్తంగా ఉండాలని, గంజాయి ఇతర మత్తు పదార్థాలపై ప్రజలు బానిసలుగా మారవద్దని, ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచిస్తూ, గ్రామంలో సిసి కెమెరాల ఏర్పాటుకు గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, వ్యాపారస్తులు సహకరించాలని తెలిపారు. మూఢ నమ్మకాలు,రోడ్డు ప్రమాదాలు, గంజాయి ఇతర మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలు, సామాజిక రుక్మతల గురించి సిద్దిపేట పోలీస్ కళాబృందం సభ్యులు బాలు, రాజు, తిరుమల, తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం సభ్యులు శ్యాంసుందర్, కనకయ్య, హరిప్రసాద్, బిక్షపతి, ప్రకాష్, శైలజ, నాటకం పాటల రూపంలో ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, నాయకులు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

## జన సేవా సమితి ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం



వార్త 8లో




www.aakshitha.com
People's voice
# అక్షిత
AKSHITHA NATIONAL DAILY
తెలుగు జాతీయ దినపత్రిక
15 15th Anniversary 15

## తెలంగాణ దిక్సూచి

గురువారం, 17 అక్టోబర్ 2024 పేజీలు : 8


# హాలియా మార్కెట్ అభివృద్ధికి కృషి

## రాష్ట్ర వ్యవసాయ శాఖ, నల్గొండ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

హాలియా మార్కెట్ అభివృద్ధికి తన వంతు పూర్తి సహకారం అందిస్తానని రాష్ట్ర వ్యవసాయ శాఖ, నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. బుధవారం హలియా పట్టణంలోని లక్ష్మీనరసింహ గార్డెన్లో నిర్వహించిన హాలియా నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రైతుల సంక్షేమం కోసం, రైతాంగానికి చేయాల్సిన అన్ని పనులను తమ ప్రభుత్వం చేస్తుందని తెలిపారు. రైతుల రుణమాఫీలో భాగంగా ఇప్పటివరకు 22 లక్షల మంది రైతులకు 18 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ జమ చేయడం...మిగతా 2లో





## ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలనలో వార్డు ఆఫీసర్ల పాత్ర కీలకం

వార్త 8లో



## కుటుంబ సమేతంగా మేడారంలో పూజలు నిర్వహించిన మంత్రి కొండా సురేఖ

వార్త 8లో

# స్వచ్ఛ మిర్యాలగూడగా తీర్చిదిద్దుదాం


**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ మున్సిపాలిటీని స్వచ్ఛ మిర్యాలగూడ చేయడంలో పారిశుద్ధ్య సిబ్బంది కృషి చేయాలని మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ కోరారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులకు చెత్తా ఎత్తే వీల్ బారోలను అందజేసి ఆయన మాట్లాడుతూ పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణకు అవసరమైన పరికరాలు అందజేసేందుకు తన వంతు కృషి చేస్తానని ఆయన చెప్పారు. మిర్యాలగూడ మునిసిపాలిటీని నంబర్ ఒన్ గా తీర్చి దిద్దేందుకు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ ఎండీ. యూసుఫ్ కోరారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ నాగలక్ష్మి భార్గవ్, కౌన్సిలర్లు అమృతం దుర్గా సత్యం, పోదిల చంద్రకళ, కుర్ర చైతన్య, సాధినేని ప్రవంతి, సాదేఖా ఖాదర్, తలకోల సుజాత, ఎం.ఎ. సలీం, మల్గం రమేష్, శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, జావాన్లు సాదిక్ అలి, నాగరాజు పాల్గొన్నారు.



## ఎన్ఆర్ఐ రావిళ్ళ సాయిశ్రీకి ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ అభినందనలు

### సాఫ్ట్వేర్ రంగంలో రాణించి కోదాడకు మంచి పేరు తేవాలి



వార్త 2లో



## బిజెపి గెలుపు దిశగా కంకణ బద్ధులై పని చేయాలి

వార్త 8లో

# ఎన్ఆర్ఐ రావిళ్ళ సాయిశ్రీకి ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ అభినందనలు







## సాఫ్ట్వేర్ రంగంలో రాణించి కోదాడకు మంచి పేరు తేవాలి

**కోదాడ, అక్షిత ప్రతినిధి**

సాఫ్ట్వేర్ రంగంలో రాణించి కోదాడ పట్టణానికి మంచి పేరు తేవాలని ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలో గోపిరెడ్డి నగర్ కు చెందిన కాంగ్రెస్ నాయకులు రావిళ్ళ కృష్ణారావు నివాసంలో ఆమె మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్నేని బాబుతో కలిసి రావిళ్ళ సాయిశ్రీకి అభినందనలు తెలుపుతూ మాట్లాడారు. సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించి గుర్తింపు పొందాలన్నారు. ఈ సందర్భంగా సాయి శ్రీ మాట్లాడుతూ దసరా సందర్భంగా అమెరికా నుండి జన్మభూమి కోదాడకు వచ్చినట్లు చెప్పారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు అమెరికాలో కూడా ఘనంగా పాటిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సుంకరి నాగయ్య, వేమూరి విద్యాసాగర్, లైటింగ్ ప్రసాద్, పోటు మధు, పిఎల్ లక్ష్మయ్య తదితరులున్నారు.

# క్విజ్ పోటీలో సత్తా చాటిన నాగార్జున స్కూల్ విద్యార్థిని

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:**

ప్రపంచ ప్రమాణాల దినోత్సవాన్ని పురస్కరించుకొని బ్యూరో ఇండియన్ స్టాండర్డ్స్ వారు నిర్వహించిన క్విజ్ పోటీల్లో శేరిలింగంపల్లి మండలం రాయదుర్గం లోని నాగార్జున హై స్కూల్ లో 8 వ తరగతి చదువుతున్న మరోజు తెహితి సత్తా చాటి రెండో స్థానంలో నిలిచింది.ల్ ముఖ్యంగా ఇంజనీరింగ్, డిగ్రీ విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీలో పరిమాణం కంటే నాణ్యత గొప్పదని చాటి చెప్పి న్యాయ నిర్నేతలు అడిగిన ప్రశ్నలకు ముందుగా సమాధానం చెప్పి అందరిని ఆశ్చర్యం పరిచింది. రెండవ స్థానం సంపాదించి రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా నగదు బహుమతి తో పాటు ప్రశంసా పత్రాన్ని అందుకుంది. మంచి ప్రతిభ కనబరిచి స్కూల్ కు గుర్తింపు తెచ్చిన తెహితి ని స్కూల్ కరస్పాండెంట్ భరత్ కుమార్, ప్రిన్సిపాల్ సుందరి లు విద్యార్థి ని అభినందించారు. స్కూల్ సిబ్బంది ఎంకరేజ్ మెంట్ తోనే తాను విజయం సాధించగలిగానని తెహితి తెలిపింది.




# హాలియా మార్కెట్ అభివృద్ధికి కృషి

(మొదటి పేజీ తరువాయి)

జరిగిందని ,మరో 20 లక్షల మంది రైతులకు దీపావళి లోపు రుణమాఫీ నిధులను వారి అకౌంట్లో జమ చేస్తామని తెలిపారు. అదే విధంగా 2 లక్షలు కన్నా పైన రుణాలు తీసుకున్న వారికి కూడా షెడ్యూల్ ప్రకటించి ఎవరెవరికి ఎప్పుడు రుణమాఫీ నిధులు జమ చేయాలో ముందే తెలియజేస్తామని మంత్రి తెలిపారు .పంటల భీమా, రైతు భరోసా సైతం తమ ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు.ఒకవైపు రైతు సంక్షేమం, ఇందిరమ్మ ఆరు గ్యారెంటీలతో పాటు, అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే నంబర్ వన్ గా తీర్చిదిద్దుతామన్నారు. భవిష్యత్తులో ఆయిల్ ఫామ్ తోటలకు మంచి డిమాండ్ ఉందని, నల్గొండ జిల్లాలో ఈ సంవత్సరం పదివేల ఎకరాలలో ఆయిల్ ఫామ్ తోటలు సాగు చేస్తున్నారని, మరో పదివేల ఎకరాలు సాగు చేస్తే జిల్లాలో పామాయిల్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేస్తామని, పామాయిల్ పెంపకం వల్ల రైతులకు ఎలాంటి ఇబ్బంది లేదని, అంతర పంటలు సాగు చేసుకుని లాభం పొందవచ్చు అని, అంతేకాక ప్రభుత్వం ఎకరాకు 50 వేల రూపాయల సబ్సిడీ సైతం ఇస్తుందని మంత్రి తెలిపారు. .సమావేశానికి హాజరైన మరో మంత్రి ఆర్ అండ్ బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ దేశానికి వెన్నెముక రైతు అని, అలాంటి రైతుకు సేవ చేసే అవకాశం నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీలకు వచ్చిందని, అందువల్ల హాలియా నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ బాధ్యతగా పనిచేసి రైతులకు సేవ చేసుకోవాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గత ప్రభుత్వం చేసిన 7 లక్షల కోట్ల రూపాయల అప్పుకు వడ్డీ కడుతూనే ముందుకు సాగుతున్నదని, గత ప్రభుత్వం కాళేశ్వరం పేరుతో ప్రాజెక్ట్ కట్టడం, కూలిపోవడం జరిగిందని, అంతేకాక ప్రతినెల 15, 20 తేదీలలో ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇచ్చేదని, అలాంటిది తాము ప్రతినెల మొదటి తేదీన జీతాలు ఇస్తున్నామని, 18 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేశామని,ఒక్కొక్కటి 150 కోట్ల రూపాయల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ హాస్టళ్ళు నిర్మిస్తున్నామని, 500 రూపాయలకే ఎల్పిజి గ్యాస్ ఇస్తున్నామని, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించామని ,ఐదు లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వనున్నామని, ఇందిరమ్మ కమిటీలను వేస్తున్నామని, నాగార్జునసాగర్ కు అవసరమైతే తన కోటతో పాటు, ఇన్చార్జి మంత్రివర్యులు, ఎమ్మెల్యే కోటాతో కేటాయించిన దానికంటే అదనంగా ఇండ్లు ఇస్తామని తెలిపారు. 11 వేల టీచర్ పోస్టులను భర్తీ చేసామని, ఎస్ఎల్బిసి సొరంగం పనులకు సంబంధించిన మిషన్ చెడిపోతే అందుకు సంబంధించిన విడి భాగాన్ని అమెరికా నుండి తెప్పించి పనులు మొదలుపెట్టించి రెండు సంవత్సరాలలో పూర్తి చేస్తామని తెలిపారు.నల్గొండ పార్లమెంట్ సభ్యులు రఘువీర్ రెడ్డి





మాట్లాడుతూ హాలియా మార్కెట్ కమిటీకి ప్రభుత్వం తరఫున అవసరమైన అన్ని రకాల సహాయ, సహకారాలు అందిస్తామని, ప్రభుత్వానికి, మార్కెట్ కు, రైతులకు మంచి పేరు వచ్చేలాగా మార్కెట్ కమిటీ కృషి చేయాలని పిలుపునిచ్చారు.నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ హాలియా చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, వైస్ చైర్మన్ చంద్ర శేఖర్ లు మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ కమిటీ ద్వారా రైతులకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని, రైతుల సంక్షేమానికి ఎల్లప్పుడూ పాటుపడతామని తెలిపారు. నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జయ వీర్ రెడ్డి సమావేశానికి అధ్యక్షత వహించి మాట్లాడుతూ హాలియా వ్యవసాయ మార్కెట్ కమిటీ రైతులకు అండగా నిలబడి అన్ని రకాల సహాయ సహకారాలు అందించాలని కోరారు.మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ ,మాజీ జెడ్ పి వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు మాట్లాడారు. వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ నాగేశ్వరరావు, జిల్లా మార్కెటింగ్ అధికారి ఛాయాదేవి ,జిల్లా వ్యవసాయ అధికారి శ్రావణ్ తదితరులు హాజరయ్యారు.కాగా జిల్లా మార్కెటింగ్ అధికారి ఛాయాదేవి నూతనంగా ఎన్నిక కాబడిన హాలియా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ ,డైరెక్టర్ల చేత ప్రమాణ స్వీకారం చేయించారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి ధాన్యం కొనుగోలు వెంటనే చేపట్టాలి

**యాదాద్రి భువనగిరి అక్షిత ప్రతినిధి :**

భూదాన్ పోచంపల్లి మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని కొండమడుగు నర్సింహ బుధవారం రోజున సిపిఎం పోచంపల్లి మండల కార్యదర్శివర్గ సమావేశం ప్రసాదం విష్ణు అధ్యక్షతన దొతిగూడెం గ్రామంలో జరుగగా ఈ సమావేశంలో నర్సింహ పాల్గొని మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో ఇప్పటికే రైతులు 50 శాతం పైగా వరి చెల్లు కోసి ధాన్యాన్ని మార్కెట్లోకి తీసుకొచ్చారని అన్నారు. మార్కెట్లలల్లో సరైన సౌకర్యాలు లేకపోవడం, వరి ధాన్యాన్ని నిలువ చేసుకోవడానికి పట్టాలు లేకా అకాల వర్షాలు వస్తుండడంతో ధాన్యం తడిసి రైతు నష్టపోతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. గత పంట సందర్భంలో కూడా ధాన్యం కొనుగోలు వెను వెంటనే కోనుగోలు చెయ్యకపోవడంతో వర్షాలు పడి ధాన్యం తడిసి మోలకెత్తడంతో రైతులు ఆధాన్యాన్ని అమ్మడం కోసం అనేక ఇబ్బందులు పడి ధాన్యాన్ని తక్కువ ధరకు అమ్ముకున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి తమ ఎన్నికల వాగ్దానాలలో వరి ధాన్యానికి 500 రూపాయలు బోనస్ ఇస్తామని



.ధాన్యం కొనుగోలు చేస్తున్న సందర్భంలో ఎక్కడ కూడా రైతులకు నష్టం జరగకుండా ధాన్యం చూడాలని, కొనుగోలు చేసే సందర్భంలో రైతులకు కోత విధించకుండా సరైన ధరను ఇస్తూ క్వింటాలుకు ధాన్యాన్ని ఏమాత్రం తరుగు తీసేయకుండా కొనుగోలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు సూచించారు. ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి, మండల కార్యదర్శివర్గ సభ్యులు కోట రామచంద్రారెడ్డి, మంచాల మధు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమం ఇందిరమ్మ రాజ్యంతోనే సాధ్యం

**-రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**-34 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ**

**-61 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ**

**-అక్టోబర్ నెలాఖరు వరకు ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభం**

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

రాష్ట్రంలో పేదల సంక్షేమం ఇందిరమ్మ రాజ్యంతోనే సాధ్యమని రాష్ట్ర రెవెన్యూ సమాచార పౌరసంబంధాల గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం నేలకొండపల్లి మండల కేంద్రంలోని భక్త రామదాసు ధ్యాన మందిరం ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి నేలకొండపల్లి మండలం లబ్ధిదారులకు కాటమయ్య రక్షక కవచం భద్రత కిట్లను కళ్యాణ లక్ష్మి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. నేలకొండపల్లి మండలంలో 34 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి పథకం క్రింద ఒక్కో జంటకు లక్షా 116 రూపాయల చొప్పున మొత్తం 34 లక్షల 3 వేల 944 రూపాయలను అదే విధంగా 61 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి క్రింద మొత్తం 17 లక్షల 72 వేల 500 రూపాయల చెక్కులను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పేదలకు మంచి జరగాలంటే ఇందిరమ్మ రాజ్యంతో సాధ్యమని ప్రజల ఆశీర్వాదంతో ప్రజా ప్రభుత్వం ఏర్పడి 10 నెలలు గడిచిందని ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం పేదల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. పాలేరు నియోజకవర్గంలో 8 నుంచి 12వ తరగతి వరకు చదివే చిన్నారులకు పిఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 620 సైకిళ్లను పంపిణీ చేస్తున్నామని ఇంతకుముందు కూసుమంచి మండలంలో పంపిణీ చేశామని నేడు నేలకొండపల్లి మండలంలోని చిన్నారులకు సైకిళ్ళు అందిస్తున్నామని అన్నారు. చిన్నారుల తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా బాగా చదువుకోవాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ కాటమయ్య రక్షక కవచ కిట్లకు సంబంధించి పాలేరు అసెంబ్లీ నియోజకవర్గానికి 100 కిట్లు వచ్చాయని దీనికి సంబంధించి ఎంపిక చేసిన గీత కార్మికులకు ఈ కిట్లు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీఓ జి. గణేష్ జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగేందర్ రెడ్డి జిల్లా విద్యా శాఖ అధికారి సోమశేఖర శర్మ సహాయ ఎక్సైజ్ సూపరింటెండెంట్ వేణుగోపాల్ రెడ్డి నేలకొండపల్లి మండల తహసీల్దార్ మాణిక్యరావు ఎంపీడీఓ ఎర్రయ్య ప్రజాప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# బొమ్మకూరు రిజర్వాయర్ లో ఉచిత చేప పిల్లల పంపిణి... జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి...



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

గత ప్రభుత్వంలో మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపిన ఘనత కేసీఆర్‌దేనని జనగామ ఎమ్మెల్యే డాక్టర్. పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో భాగంగా జనగామ నియోజక వర్గం బొమ్మకూరు రిజర్వాయర్ లో బుధవారం మత్స్య శాఖ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్బంగా గంగమ్మ తల్లి ప్రత్యేక పూజలు చేసి చేప పిల్లలను విడుదల చేశారు... ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ... గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజాహిత సంక్షేమ పథకాలను అందిస్తుండడంతో ప్రతి ఇంట ఆనందం వెల్లివిరుస్తుందని అన్నారు. మత్స్యకారులకు ఆర్థిక భరోసా పెరిగిందని వెల్లడించారు. రాష్ట్రంలోని అన్ని కులవృత్తులకు ప్రోత్సాహం అందిస్తూ వారికి అండగా నిలిచారని పేర్కొన్నారు.

# అధికారులు సత్వరమే కమిటీలను పూర్తిచేసి పంపాలి

**యాదాద్రి భువనగిరి అక్షిత ప్రతినిధి :**

ఇందిరమ్మ కమిటీలనుఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో అధికారులు సత్వరమే కమిటీలను పూర్తిచేసి పంపాలని ఎంపీడీ.ఓలకు జిల్లాలో కలెక్టర్ హనుమంతు కే.జండగే ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపికలో కమిటీకి బాధ్యత ఉండటంతో కమిటీలను పారదర్శకంగా ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో స్థానిక సంస్థ ల అదనపు కలెక్టర్ గంగాధర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా కార్యనిర్వాహక ముఖ్య ప్రణాళిక అధికారి శోభారాణి,మండల యమ్ పి డి ఓ లు పాల్గొన్నారు.



# ట్రేడ్ లైసెన్స్ జారీ లక్ష్యాన్ని సాధించాలి

**వరంగల్, అక్షిత బ్యూరో:**





ట్రేడ్ లైసెన్స్ జారీ లక్ష్యాన్ని సాధించాలని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ సుధారాణికమిషనర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. పారిశుద్ధ్యం, పన్నుల సేకరణ, పారిశుద్ధ్య వాహనాల స్థితిగతులు తదితర అంశాలపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ బల్దియా వ్యాప్తంగా పారిశుద్ధ్య నిర్వహణ పక్కాగా జరగాలని, ఇంటింటి నుండి తడి పొడి చెత్త వేరువేరుగా విధిగా సేకరించడంతో పాటు, స్వచ్ఛ ఆటో డ్రైవర్లు ఇంటి యజమాని సంతకం లాగ్బుక్ లో ఖచ్చితంగా తీసుకునేలా సానిటరీ ఇన్స్పెక్టర్లు పర్యవేక్షించాలన్నారు. వరుసగా మూడు రోజులు తడి పొడి చెత్త అందించని ఇంటి యజమానికి పెనాల్టీలు వెయ్యాలన్నారు. చికెన్ మటన్ , ఫిష్ వేస్టులు మురుగు కాలువలలో వేసేవారిపై పెనాల్టీలు వేస్తూ క్రమబద్ధంగా సేకరించిన చర్యలు తీసుకోవాలన్నారు.

పారిశుద్ధ్య వాహనాలను ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ కు వెంటనే అనుసంధానం చేయాలన్నారు. డివిజన్లో రోడ్లపై చెత్త వేసే వల్నేరబుల్ పాయింట్లను గుర్తించి నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్లాస్టిక్ వల్ల జరిగే అనర్థాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని, ప్లాస్టిక్ ను అరికట్టుటకు నియమించిన ఎన్ఫోర్స్మెంట్ టీంలు క్రియాశీలంగా పనిచేయాలన్నారు. దోమల నివారణకు ప్రతి డివిజన్ కు ఒక ఫాగింగ్ మిషన్ అందుబాటులో ఉందని, ప్రణాళిక బద్ధంగా ఫాగింగ్ నిర్వహించాలన్నారు. కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ మాట్లాడుతూ ట్రేడ్ లైసెన్స్ వసూలు లక్ష్యం ఈ ఆర్థిక సంవత్సరానికి 11 కోట్లు కాగా కేవలం మూడు కోట్ల రూపాయలు మాత్రమే వసూలు చేయడం జరిగిందని మిగిలి ఉన్న 8 కోట్ల రూపాయలలో వచ్చే వారానికల్లా కనీసం 70 శాతం సేకరించాలని, ట్రేడ్ లైసెన్స్ లతో పాటు వాటికి సమాంతరంగా ఆస్తి పన్ను, నల్ల పన్ను వసూలు చేయాలన్నారు. పారిశుద్ధ్య వాహనాలు వెహికల్ షెడ్ లో పెండింగ్ లో ఉండకుండా త్వరితంగా మరమ్మతులు జరిగేలా ఇంజనీరింగ్ శానిటేషన్ అధికారులు పర్యవేక్షించాలన్నారు. డివిజన్లో చెత్త సేకరణ ఏ రోజుకు ఆ రోజుకు జరగాలని, పారిశుద్ధ్య కార్మికులు గైరహదారు కాకుండా చర్యలు తీసుకుంటూహాజరు రిజిస్టర్ను నిత్యం పర్యవేక్షించాలన్నారు. ఆయా అంశాలపై నిర్దేశించిన లక్ష్యాలను సాధించి వచ్చేవారం నిర్వహించే సమీక్షలు నివేదించాలన్నారు. ఈ సమావేశంలో సి ఎమ్ హెచ్ డాక్టర్ రాజిరెడ్డి, ఏం హెచ్ ఓ డాక్టర్ రాజేష్, బయాలజిస్ట్ మాధవరెడ్డి, సానిటరీ సూపర్వైజర్లు, సానిటరీ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఏఆర్ మిల్లు ఆస్తుల వేలానికి ప్రభుత్వ యంత్రాంగం చర్యలు

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లాలోని కొణిజర్ల లో ఉన్న ఎస్ఏఆర్ మిల్లు ఆస్తుల వేలానికి ప్రభుత్వ యంత్రాంగం చర్యలు చేపట్టింది. ఎస్ఏఆర్ మిల్లుకు సంబంధించి యజమాని కొణిజర్ల మండలం గుండ్రాతిమడుగు గ్రామానికి చెందిన ఎం రామ జ్యోతి భర్త బాలకృష్ణ ప్రసాద్ ప్రభుత్వానికి 2022-23 రబీ కెఎంఎస్ 2023-24 ఖరీఫ్ సిఎంఆర్ బకాయిలకు సంబంధించి 81 కోట్ల 60 లక్షల 90 వేల 635 రూపాయలు బాకీ పడగా ఈ సొమ్మును తీర్చాల్సిందిగా గతంలో జారీ చేసిన మొదటి నోటీసు గడువు ముగిసిననూ బాకీదారు నుండి ఎటువంటి స్పందన రాకపోవడంతో ప్రస్తుతం రెండవ నోటీసు జారీ చేశారు. రెండవ నోటీసు గడువులోగా సంబంధిత డిఫాల్టర్ బాకీ సొమ్ము చెల్లించని పక్షంలో రెవెన్యూ రికవరీ యాక్ట్ ప్రకారం డిఫాల్టర్ ఆస్తులను వేలం వేసేందుకు ప్రభుత్వ యంత్రాంగం చర్యలు చేపట్టింది.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు



**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

మండలంలోని మహబూబ్ నగర్ గ్రామానికి చెందిన కందుకూరి కృష్ణ మూర్తి తల్లి అనారోగ్యంతో మరణించగా వారి పార్థివా దేహానికి మండల బిఆర్ఎస్ నాయకులు నివాళ్లు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఇటీవల మరణించిన గూడ చిరంజీవి కుటుంబ సభ్యులను, రంగ సాయి పేటలో మరణించిన పోశాల శాంతమ్మ కుటుంబ సభ్యులను వారు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు స్థానిక మాజీ సర్పంచ్ గాదె రవీందర్ రెడ్డి మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, చందు రామ్, కొమ్ము రాజు గ్రామ పార్టీ అధ్యక్షుడు లక్కం కుమార్ పార్టీ ముఖ్య నాయకులు చెన్నబోయిన యాకయ్య,సంతోష్ రెడ్డి,గూడ రాజు తదితరులు పాల్గొన్నారు.

# గ్యార్వి ఉత్సవంలో బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

గచ్చిబౌలి డివిజన్ బాపూనగర్, ఈ హర్క మసీద్ దగ్గర, గుల్మోహన్ పార్క్ ఎదురుగా బాపూనగర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్యార్వి షరీఫ్ ముభారక్ ఉత్సవాల్లో పాల్గొన్న బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్. ఈ సందర్భంగా భేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ గ్యార్వి షరీఫ్ పండుగను ముస్లింలు హిందువులుమత సామరస్యానికి ప్రతీకగా జరుపుకుంటారని అన్నారు. ఎంతో పవిత్రంగా కొలిచే గ్యార్వి షరీఫ్ ఉత్సవాన్ని భక్తిశ్రద్ధలతో ఐక్యమత్యంగా శాంతియుతంగా జరుపుకోవాలని అన్నారు. భారతదేశంలో అన్ని కులాలకు అన్ని మతాలకు చోటు ఉందని అందరం కలిసి ఐకమత్యంగా అన్ని పండుగలను సంతోషాలతో వేడుకలు జరుపుకుందామని అన్నారు. ఈ భూమి మీద ఎవరు శాశ్వతం కాదని ఎవరి నమ్మకం వారిదని అందరి దేవుళ్ళను గౌరవించాలని ఈ సందర్భంగా తెలియజేశారు గార్వి షరీఫ్ ఉత్సవం కార్యక్రమ నిర్వాహకులు షేక్ ఆసిఫ్, షేక్ మొయినుద్దీన్, ఎండి ముఖరం, ఎండి ఇర్ఫామ్, సయ్యద్ ఖదీర్, మహమ్మద్ అస్లం, ఎండి. హాడ్డు, బాపు నగర్ కాలనీ పెద్దలు యువకులు మహిళా సోదరులు పెద్ద ఎత్తున పాల్గొని అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.



# అరుణోదయ నాగన్నకు జాతీయ పురస్కారం అందుకోవడం ఆనందకరం.. డప్పు కళాకారుడు అమరవరపు సతీష్

**గరిడేపల్లి అక్షిత ప్రతినిధి.**

గరిడేపల్లి మండల కేంద్రంలో అరుణోదయ నాగన్నకు యుద్ధగీతి, సుద్దాల హనుమంతు, జానకమ్మ, నాగన్నకు ప్రకటించడంతో అట్టి కరపత్రాన్ని మండల కేంద్రంలో విడుదల చేయడం జరిగింది. అరుణోదయ నాగన్నకు యుద్ధగీతి సుద్దాల హనుమంతు జానకమ్మ నాగన్నకు ప్రకటించడం హర్షించదగ్గ విషయం అని డప్పు కళాకారుడు అమరవరపు సతీష్ అన్నారు . ప్రజల పాటై ప్రజల గొంతుకై 50 ఏళ్లుగా పాటలే ప్రస్థానంగా సాగినటువంటివాడు అరుణోదయ నాగన్న సుద్దాల ఫౌండేషన్ తరపున అరుణోదయ నాగన్నకు జాతీయ పురస్కారాన్ని ఈనెల 19వ తారీఖున సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించడం జరుగుతున్నది ప్రజలు కళాకారులు కళాభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నామని సతీష్ అన్నారు . ఎన్ని కష్టాలొచ్చినా పాటని విడువని పాటగాడు అరుణోదయ నాగన్న అని అమరవరపు సతీష్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా బిక్షపతి, హుజుర్నగర్ నియోజకవర్గం బి ఆర్ యస్ నాయకులు రాపోల్ నవీన్, జీలకర్ర రామస్వామి, కర్రీ సతీష్ రెడ్డి, వీరబాబు, సైదులు, భాస్కర్, సారంగపాణి, సైదా, పిట్ట శ్రీను, ముస్తఫా, సైదులు తదితరులు పాల్గొన్నారు.




# ప్రకాష్ రెడ్డి జన్మదిన వేడుకలు....

నంగునూర్, అక్షిత ప్రతినిధి

గట్లామల్యాల మాజీ ఉప సర్పంచ్ ప్రకాష్ రెడ్డి జన్మదిన సందర్భంగా యువ నాయకులు వంగ రాజేశ్వర్ రెడ్డి నీ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వీరనాయక్ మాజీ ఉపసర్పంచ్ తిరుపతి, గ్రామ రైతు బంధు సమితి అధ్యక్షులు ఇంగి నరేష్,మాజీ వార్డు సభ్యులు రంగు వెంకన్న,తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో పత్తి కొనుగోలు చేయుటకు అన్ని ఏర్పాట్లు చేయాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్





**సూర్యాపేట అక్షిత బ్యూరో**

బుధవారం కలెక్టర్ సమావేశ మందిరం నందు జిల్లాలో పత్తి కొనుగోలు ప్రక్రియకు సంబంధించి సిసిఐ వ్యవసాయ మార్కెటింగ్ తూనికల కొలతలు, పోలీస్ రవాణా జిన్నింగ్ మిల్లుల యజమాలతో పాటు సంబంధిత శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ తేజస్ మాట్లాడుతూ పత్తి క్వింటాలకు సిసిఐ కనీస మద్దతు ధర 7521 లుగా నిర్ణయించడం జరిగిందని తెలిపారు. వ్యవసాయ అధికారుల సమాచారం మేరకు జిల్లాలో 78 వేల ఎకరాలలో పత్తి సేకరణకు అవకాశం ఉందని తెలిపారు. జిల్లాలో 6 జిన్నింగ్ మిల్ కేంద్రాలలో పత్తి కొనుగోలు చేస్తారని, సూర్యాపేటలో 1,మంజీత్ కాటన్ ప్రైవేట్ లిమిటెడ్ బాలెంల. తిరుమలగిరి లో 3 జన్నింగ్ మిల్లులు, సిద్ధి ఫైబర్, సంతోషిమాత కాటన ఇండస్ట్రీస్, శ్రీనివాస జిన్నింగ్ మిల్ చింతలపాలెంలో 2 జెన్నింగ్ మిల్లులు, డాక్టర్ అండ్ ఫ్రెండ్స్ కాటన్ జిన్నింగ్ మిల్ భారతమ్మ కాటన్ మిల్లు వద్ద కొనుగోలు జరుగుతుందని సిసిఐ అధికారులు అని ఏర్పాట్లు చూడాలని కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా కొనుగోళ్ల గురించి గ్రామాలలో విస్తృత ప్రచార నిర్వహించాలని మార్కెట్ అధికారులకు కలెక్టర్ సూచించారు. గోడపత్రికలు కరపత్రాలు ముద్రించి ప్రచారం చేయాలని, కనీస మద్దతు ధర గురించి రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. రైతుల నుండి కొనుగోలు చేసే వద్ద త్రాగునీరు థాంక్యూ ఏర్పాటు చేయాలన్నారు ,చివరి కేజీ వరకు పత్తి కొనుగోలు చేస్తామని తెలిపారు. ఫైర్ ఆఫీసర్స్ మిల్లులను పరిశీలించి నివేదిక అందించాలని కలెక్టర్ పేర్కొన్నారు. పోలీస్ అధికారులు అన్నిచోట్ల బందోబస్తు నిర్వహించాలని అలాగే ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చూడాలన్నారు. విద్యుత్ శాఖ అధికారులు నిరంతర విద్యుత్ సరఫరా ఉండేటట్లుగా చూడాలన్నారు మిల్లు యజమానులు హమాలీల సమస్య లేకుండా చూడాలని తెలిపారు పత్తి కొనుగోలు చేసిన మూడు రోజులలో రైతు ఖాతాలో డబ్బులు జమ చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. రైతులకు ఎలాంటి సమస్య ఉత్పాన్నమైన టోల్ ఫ్రీ నెంబర్ 6281492368 కు ఫోన్ చేయాలని కలెక్టర్ తేజస్ సూచించారు. లీగల్ మెట్రాలజీ అధికారులు జర్నింగ్ మిల్లుల వద్ద తూకం కచ్చితంగా ఉండేలా చూడాలని, ఎలక్ట్రానిక్ తూకం స్కేల్ ని కూడా తనిఖీ చేయాలని, గిన్నింగ్ మిల్లుల వద్ద కంప్యూటర్లు, ప్రింటర్లు వెబ్ కెమెరాలు, తూనికలు, ఫింగర్ ప్రింటర్స్ స్కానర్లు, ఇంటర్నెట్ సదుపాయం, ఏఎంసీ కార్యదర్శులు పరిశీలించిన నివేదిక సమర్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ బిఎస్ లతా సూర్యాపేట మార్కెటింగ్ అధికారి ఆర్ సంతోష్ కుమార్ స్టేషన్ ఫైర్ ఆఫీసర్ జానయ్య, వీద్యుత్ శాఖ అధికారి ఉదయ భాస్కర్, డిఐసి జనరల్ మేనేజర్ జే సీతారాం, ఆర్టిఓ జి సురేష్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి జి శ్రీధర్ రెడ్డి, మార్కెటింగ్ అధికారులు కే శ్రీధర్, డి శ్రీనివాసరావు, వెంకట్ రెడ్డి జిన్నింగ్ మిల్లు యజమానులు ఆరు రామన్ సిహెచ్ లక్ష్మీనారాయణ ఉదయ్ కుమార్ కే సంజీవరెడ్డి, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# కళ్యాణ సుందరానికి అవార్డుల పంట

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఎవరైనా తనకు ఉన్నదానితో దానం చేస్తారు అంతేకానీ ఉన్నదంతా దానం చేయడం అనేది లోకంలో బహు అరుదు కానీ వీటన్నిటికీ ఆతీతం పైన ఫోటోలో ఉన్న వ్యక్తి కళ్యాణ సుందరం ఇతను తమిళనాడు రాష్ట్రంలో నిరుపేద కుటుంబంలో పుట్టాడు. ఊహ తెలియకముందే తండ్రి కన్నుమూశాడు. ఉన్నదాంట్లో సాయం చేయాలనే తల్లి గుణమే ఈ కళ్యాణ సుందరానికి అబ్బింది. కష్టపడి చదివాడు. లిటరేచర్ లో మాస్టర్ డిగ్రీ చేశాడు లైబ్రరీ సైన్స్ లో గోల్డ్ మెడలిస్ట్ లైబ్రేరియన్ గా జీవితం మొదలుపెట్టాడు. మొదటి నెల నుంచే విరాళాల పరంపర కొనసాగింది. లైబ్రేరియన్ గా డ్యూటీ అయిపోగానే ఒక హెూటల్లో సర్వర్ గా పని చేసేవాడు. అలా వచ్చిన డబ్బుల్ని కూడా దానం చేశాడు. జీవితంలో ప్రతి పైసా పక్కవాడి క్షేమం కోసమే ఖర్చు చేశాడు చివరికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెన్షన్ డబ్బులు కూడా చారిటీలకే ఇచ్చేశాడు కళ్యాణ సుందరాన్ని అత్యుత్తమ లైబ్రేరియన్ గా కేంద్ర ప్రభుత్వం గుర్తించింది. అంతేకాదు అమెరికా మ్యాన్ ఆఫ్ ద మిలీనియం అవార్డు ఇచ్చి సత్కరించింది. కేంబ్రిడ్జ ద ఇంటర్నేషనల్ బయోగ్రాఫికల్ సెంటర్ సంస్థ ప్రపంచంలో అత్యంత ఉదాత్తమైన వ్యక్తిగా ఇతనిని గుర్తించింది ఐక్యరాజ్యసమితి ఈయనను 20వ శతాబ్దపు విశిష్ట



వ్యక్తులలో ఒకరిగా కీర్తించింది. ఈ కళ్యాణ సుందరానికి అవార్డులు సత్కారాల ద్వారా వచ్చిన 30 కోట్ల రూపాయలను కూడా పేద ప్రజలకు దానం చేశాడు అయితే కళ్యాణ సుందరం పెళ్లి చేసుకోలేదు ఎందుకని ఎవరైనా అడిగితే పెళ్లి చేసుకుంటే జీవితంలో చేయాలనుకున్న పనుల ప్రాధాన్యత మారిపోతుంది బంధాలు మనం చేయాలనుకునే పనులకు అడ్డుగా నిలుస్తాయి అని అనేవాడు పెళ్లి చేసుకోవా అని సన్నిహితులు ఎవరైనా అడిగితే పేరులోనే కళ్యాణం ఉంది కదా ఇంకెందుకు పెళ్లి అని జోక్ చేస్తూ ఉంటాడు అందరితో ఇంతటి పేరు ప్రఖ్యాతలు ఉన్న కళ్యాణ సుందరం చాలా సాదాసీదాగా ఉంటారు ఆడంబరం నచ్చదు సింప్లిసిటీకి నిలువెత్తు నిదర్శనం జీవితంలో నన్ను ప్రభావితం చేయనది డబ్బొక్కటే అంటాడు అందుకే దాన్ని నలుగురికి పంచాలని జీవితాశయంగా పెట్టుకున్నాడు పుట్టేటప్పుడు ఏమి తీసుకురాలేదు వెళ్లేటప్పుడు ఏమి తీసుకెళ్ళం మధ్యలో ఎందుకంత ఆడంబరం అంటాడు కళ్యాణ సుందరం ఏదీ తన ఆస్తి అనుకోలేదు చివరికి తన నెల జీతం కూడా తనది కాదు అనుకున్నాడు ఆ సిద్ధాంతాన్ని గట్టిగా నమ్మాడు కాబట్టే సంపాదించిన ప్రతి రూపాయిని దానం చేయగలిగాడు.

# చెక్ డ్యాం మంజూరు చేయాలని కొమ్మూరికి వినతి



**చేర్యాల అక్టోబర్ 16 అక్షిత ప్రతినిధి:**

చేర్యాల మండలం ఆకునూరు గ్రామంలోని పల్లె వాగు వద్ద చెక్ డ్యాం మంజూరు చేయాలని కోరుతూ, బుధవారం జనగామ డీసీసీ అధ్యక్షులు, నియోజకవర్గ ఇంచార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డికి చేర్యాల తన నివాసంలో ఆకునూరు గ్రామ ప్రజలు వినతి పత్రం అందించారు. అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలో ఉన్న పోల్కమ్మ చెరువు ఎండాకాలంలో పూర్తిగా ఎండిపోయి ఉంటుందని, అదేవిధంగా గ్రామంలో మహిళలు బతుకమ్మలను అదే చెరువులో నిమజ్జనం చేస్తారని, ఆ చెరువు పూర్తిగా ఎండిపోయి ఉంటుందని తెలిపారు. కావున రుద్రాయపల్లి వాగు (అబ్బోల్ల చింతల) వద్ద చెక్ డ్యాం నిర్మించినట్లయితే పోల్కమ్మ చెరువులోకి గోదావరి జలాలు చేరుతాయని, వెంటనే చెక్ డ్యాం మంజూరు చేయాలని కోరారు. ఈ విషయంపై ప్రతాపరెడ్డి సానుకూలంగా స్పందించి చెక్ డ్యాం ఏర్పాటుకు కృషి చేస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఈరి భూమయ్య, కాంగ్రెస్ మండల నాయకులు పుర్మ ఆగంరెడ్డి, కాంగ్రెస్ ఆకునూరు గ్రామ శాఖ అధ్యక్షులు ఆకుల రాజు గౌడ్, సోషల్ మీడియా మండల అధ్యక్షుడు అందే నాని, కాంగ్రెస్ గ్రామ నాయకులు వెలగల రఘువీర్, జంబుల వెంకటరెడ్డి, కోయినేని నరసయ్య, రణం శ్రీకాంత్, మరియు సుదర్శన్, కొమురయ్య, సిద్దయ్య తదితరులు ఉన్నారు.

# గుర్తు తెలియని దుండగుల కత్తుల దాడిలో వ్యక్తి మృతి

**మాడుగులపల్లి అక్షిత ప్రతినిధి:**



మాడుగులపల్లి మండలంలోని నారాయణపురం గ్రామంలో వ్యక్తిపై గుర్తు తెలియని దుండగులు కత్తులతో దాడి చేసిన ఘటన చోటు చేసుకుంది స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నారాయణపురం గ్రామానికి చెందిన కాకునూరి కొండయ్య గౌడ్(63) పై బుధవారం ఇంట్లో ఉండగా గుర్తు తెలియని దుండగులు ఆటోలో వచ్చి కత్తులతో దాడి చేసి బజార్లో పడేయగా కుటుంబ సభ్యులు హుటాహుటిన ఆసుపత్రికి తీసుకెళ్తుండగా మార్గ మధ్యలో మృతి చెందినట్టు తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# వివాహ మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

**సూర్యాపేట అక్షిత బ్యూరో**

మోతే మండలం గొల్లగూడెం గ్రామానికి చెందిన పెరుగు వెంకన్న యాదవ్ కుమారుడు వివాహ మహోత్సవంలో కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ పాల్గొని నూతన వధూవరుని ఆశీర్వదించారు.



ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులు యాదవ్ మాజీ సర్పంచ్ పెరుగు ఉపేందర్, టిఆర్ఎస్ నాయకులు కండక్టర్ వెంకన్న, బొజ్య, కొర్ర నరేష్, బిక్షం, పెలుగు లింగయ్య, నరేష్, గ్రామ పెద్దల పాల్గొన్నారు.

# ఓ మంత్రి చేష్టలకు విసిగి ఫిర్యాదుకు డిల్లి వెళ్లనున్న వరంగల్ కాంగ్రెస్ శ్రేణులు

**వరంగల్, అక్షిత బ్యూరో:**

మంత్రి తీరును ఏమాత్రం భరించేది లేదని, సీఎం దృష్టికి తీసుకెళ్లి తాడోపేడో తెల్చుకునేందుకు పలువురు ఎమ్మెల్యేలు రెడీ అయ్యారు. ఈ మేరకు నలుగురు ఎమ్మెల్యేలు, పార్టీ జిల్లా అధ్యక్షురాలు సమావేశమై తీవ్ర స్థాయిలో చర్చించినట్లు తెలుస్తోంది. సీఎం వద్దకు మూకుమ్మడిగా వెళ్లాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఆ మంత్రి తీరుతో తమతమ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ లో వర్గపోరు వస్తోందని.. ఇదే కొనసాగితే భవిష్యత్ కష్టమేననే విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లేందుకు రెడీ అయినట్లు సమాచారం. రహస్య సమావేశంలో 10నెలలుగా మంత్రి తీరు అటు రాష్ట్రం, ఇటు సొంత జిల్లాలో వివాదస్పదంగా మారింది. సొంత పార్టీ నేతలతోనే కయ్యానికి సై అనడం కాంగ్రెస్ పార్టీకి పెద్ద తలనొప్పిగా మారింది. తాజాగా మంత్రి వివాదాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారారు. ప్రసుత్తం మంత్రి ప్రవర్తన మాత్రం ఇటు పార్టీకి, అటు ప్రభుత్వానికి తలనొప్పిగా మారినట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి. అంతేకాదు, పార్టీలో ఆమె వ్యవహారశైలి గ్రూప్ రాజకీయాలకు తావిస్తోందా..? అనే అనుమానాలు కలుగుతున్నాయి. ఒక మంత్రిగా ఉండి ఈ విధంగా ప్రవర్తించడానికి కారణం ఏంటనేదే.. ఎవరికీ అర్థంకావడం లేదు. దీంతో ఈ అమాత్యురాలిపై హైకమాండ్ ఆగ్రహంగా ఉన్నట్టు తెలుస్తోంది.

**సినీ నటుని ఫ్యామిలీ వివాదంలో..**

ఇటీవల కేటీఆర్ ను ఇరుకున పెట్టాలనే ఆలోచనతో చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. నటుని కుటుంబంపై ఆమె చేసిన కామెంట్స్ ఇటు రాజకీయాల్లోనూ, అటు సినిమారంగంలోనూ పెద్ద సునామీనే సృష్టించాయి. అయితే మంత్రి తన వ్యాఖ్యల్ని వెనక్కి తీసుకున్నా.. ఈ వివాదం సద్దుమణగలేదు. దీంతో, అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ పరిస్థితి.. ఈ మహిళా మంత్రి విషయంలో మింగలేక కక్కలేక అన్నట్టుగా తయారైంది.

**రేవూరి ప్రకాష్‌రెడ్డి వర్సెస్ మహిళా మంత్రి**

సినీ ఫ్యామిలీ ఇష్యూతో రాష్ట్రంలోనే తీవ్ర విమర్శలు ఎదుర్కొన్న మంత్రి. తాజాగా సొంత జిల్లాలో తీవ్ర దుమారంరేపారు. సొంత జిల్లాలో, సొంత పార్టీలో ఆమె వ్యవహార శైలి మరో తీవ్ర చర్చగా మారింది. ఉప్పు, నిప్పులా ఉంటున్న పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, మంత్రి మధ్య దసరా పండగరోజు స్థానికంగా ఏర్పాటుచేసిన ఫ్లెక్సీ మరోసారి రగడకు కారణమైంది. ఫ్లెక్సీలో ఫొటో లేదంటూ, ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి ఫ్లెక్సీలను ఆమె అనుచరులు చింపేశారు. దీంతో, రేవూరి ప్రకాష్ రెడ్డి. మంత్రి మధ్య గొడవ మరోసారి పీక్స్‌కు చేరింది. గీసుకొండ పోలీస్ స్టేషన్‌లో సురేఖ అనుచరులపై.. రేవూరి ఫాలోవర్స్.. కేసు కూడా పెట్టారు. ఇక్కడిదాకా వ్యవహారం చూస్తే..

ఇదంతా కాంగ్రెస్‌లో షరా యే మామూలే అనుకోవచ్చు. కానీ, ఆ తర్వాత మంత్రి వ్యవహరించిన తీరే.. పెద్ద రచ్చకు దారితీసింది. ఎమ్మెల్యేల రహస్య భేటీ అయినట్లు సమాచారం

**ప్రత్యర్థులతోనే కాదు, సొంత పార్టీ ఎమ్మెల్యేలతోనూ మంత్రి ఢీ అంటే ఢీ అంటున్నారు. రేవూరితో ఆమె జగడం కారణంగా.. వరంగల్‌లో కాంగ్రెస్ పార్టీ రెండు గ్రూపులుగా విడిపోయింది. ఈక్రమంలోనే ఆదివారం రాత్రి నలుగురు ఎమ్మెల్యేలు, జిల్లా అధ్యక్షురాలు సమావేశమై మంత్రి తీరుపై చర్చించినట్లు సమాచారం. ఇప్పటికే మంత్రి వర్సెస్ పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మధ్య ఆధిపత్య పోరు కొనసాగుతుంది. దీనికి తోడు తూర్పు నియోజకవర్గంలో ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్యను బహిరంగగానే విమర్శించారు. అలాగే వరంగల్ జిల్లా అధ్యక్షురాలితోనూ అంతగా సఖ్యత లేదనేది బహిరంగ రహస్యమే. ఇక పశ్చిమ, భూపాలపల్లి, వర్ధన్నపేట నియోజకవర్గాల్లోనూ మంత్రి తన బలాన్ని చూపే ప్రయత్నం చేస్తున్నారని కాంగ్రెస్ శ్రేణులు చెప్పుకుంటున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా జరిగిన గీసుగొండ ఘటన పలువురు ఎమ్మెల్యేలు రహస్యంగా సమావేశం కావడానికి పురిగొల్పింది. మంత్రి తీరును ఏమాత్రం భరించేది లేదని, సీఎం వద్దకు మూకుమ్మడిగా వెళ్లాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. మంత్రి తీరుతో తమతమ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ లో వర్గపోరు వస్తోందనే విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లేందుకు రెడీ అయినట్లు సమాచారం. ఇప్పటికే మంత్రి ఇష్యూపై పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించి ఫోన్ లో మాట్లాడినట్లు తెలుస్తోంది. అయితే ఎమ్మెల్యేల రహస్య భేటి క్రమంలో మంత్రి విషయంలో పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్, ముఖ్యమంత్రి రేవంత్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారన్నది ఆసక్తి రేపుతోందనీ జిల్లా వాసులు కాంగ్రెస్ శ్రేణులు ఎదురు చూస్తున్నారు. తాజా పరిస్థితిలో ఢిల్లీ కి కూడా వెళ్లి హై కమాండ్ ను కలిసి వివరాలు అందించనున్నట్టు రాష్ట్ర వ్యవహారాల చూస్తున్న దీపా దాస్ మున్షీ కి వివరాలు ఇదివరకే అందజేసినట్లు తెలుస్తుంది సదరు మంత్రి రోజు రోజుకు తన చర్యలతో ప్రబుత్వానికి పార్టీ కి మచ్చ తెస్తున్నారని పార్టీ వర్గాలు భావిస్తున్నట్టు సమాచారం.**

# పకీర్ సాహెబ్ కు ఘన నివాళులు అర్పించిన దూదేకుల సంఘ నాయకులు

## -అనాధ వృద్దులకు అన్నదానం ఏర్పాటు

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

తెలంగాణ రాష్ట్ర నూర్ భాషా సంఘం వ్యవస్థాపకులుషేక్ పకీర్ సాహెబ్ ఆరో వర్ధంతి సందర్భంగా ఖమ్మం నగరం పాండురంగాపురంలోని వృద్ధుల అనాధ శరణాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం జిల్లా అధ్యక్షులు షేక్ బడే సాహెబ్ అధ్యక్షత వహించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ పుల్లా సాహెబ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ మీరా గోపాలపురం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మహమ్మద్ అబ్దుల్ కలాం రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ అన్వర్ పాషా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ సలీం జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ మీరా సాహెబ్ కైకొండాయిగూడెం జిల్లా యూత్ అధ్యక్షులు షేక్ నాగ సైదులు జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్ మౌలాలి జిల్లా సహాయ కార్యదర్శి షేక్ సిద్దావలి జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఉద్దండు జిల్లా కమిటీ సభ్యులు అన్వర్ పాషా రియల్ ఎస్టేట్ కారేపల్లి మండల నాయకులు షేక్ రఫీ ఖమ్మం నగర నాయకులు షేక్ సిద్ధ సాహెబ్ పాల్గొన్నారు అనంతరం జరిగిన సమావేశంలో నేలకొండపల్లి



మండలం అనాసాగరం గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు షేక్ మౌలాలిని జిల్లా ఉపాధ్యక్షులుగా చింతకాని మండలం కోమట్లగూడెం గ్రామానికి చెందిన గ్రామీణ వైద్యులు షేక్ సిద్దావళిని జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా కారేపల్లి మండలం ఉసిరికాయలపల్లి గ్రామీణ వైద్యులు షేక్ రఫీ ను జిల్లా సహాయ కార్యదర్శిగా నియమిస్తూ నియామక పత్రం అందజేశారు.



# అక్టోబర్ 18న జాబ్ మేళా నిర్వహణ

## -జిల్లా ఉపాధి అధికారి మాధవి

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

నిరుద్యోగ యువతీ యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలను కల్పించుటకు అక్టోబర్ 18న మోడల్ కెరియర్ సెంటర్ (ప్రభుత్వ ఐటిఐ టేకులపల్లి) ఖమ్మం వద్ద జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధికల్పన అధికారిణి మాధవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జాబ్ మేళాలో ఉద్యోగాలకు ఎంపిక కాబడిన వారికి 11 వేల 500 నుంచి 16 వేల రూపాయల వరకు వేతనం ఉంటుందని జాబ్ మేళాలో పాల్గొనే యువతీ యువకులకు 18 నుంచి 30 సంవత్సరాల వయస్సు ఉండాలని అన్నారు. జాబ్ మేళాలో రిలయన్స్ ట్రెండ్స్ ఖమ్మం భారతి హ్యుండై (ఖమ్మం, మధిర, కొత్తగూడెం, భద్రాచలం, మణుగూరు, పాల్వంచ) పాల్గొంటారని తెలిపారు. రిలయన్స్ ట్రెండ్స్ ఖమ్మం వారు 18 నుంచి 30 సంవత్సరాల వయసు గల వారు కస్టమర్ సర్వీస్ అసిస్టెంట్ టీం లీడర్ క్యాషియర్ పోస్టులకు 10 మంది పురుషులు 5 స్త్రీలను భర్తీ చేసుకుంటారని వీరికి ఇంటర్ లేదా డిగ్రీ అర్హత ఉండాలని వీరి వేతనం 11,500 నుంచి 15 వేల వరకు ఉంటుందని తెలిపారు. భారతి హ్యుండై కంపెనీ వారు టెలి కాలర్స్ క్రింద 5 స్త్రీలు సర్వీస్ అడ్వైజర్స్ క్రింద 5 పురుషులు ఫీల్డ్ సేల్స్ కన్సల్టెంట్ కింద 21 మంది పురుషులను ఎంపిక చేసుకుంటారని సర్వీస్ అడ్వైజర్లకు మెకానికల్ డిప్లమా ఉండాలని మిగిలిన పోస్టులకు ఏదైనా డిగ్రీ సరిపోతుందని అభ్యర్థులకు 22 నుంచి 30 సంవత్సరాల వయసు ఉండాలని టెలికాలర్లకు వేతనం 9000ం ఇన్సెంటివ్స్ సర్వీస్ అడ్వైజర్లకు వేతనం 11000ంఇన్సెంటివ్స్ ఫీల్డ్ సేల్స్ కన్సల్టెంట్లకు వేతనం 16000ంఇన్సెంటివ్స్ ఉంటాయని అన్నారు. అర్హత ఆసక్తి గల జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు తమ విద్యార్హతల సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలతో మోడల్ కెరీర్ సెంటర్ ఖమ్మం నందు అక్టోబర్ 18న ఉదయం 10 గంటలకు హాజరు కావాలని మిగిలిన వివరాలకు 7036902902, 9392922065 ఫోన్ నెంబర్ల నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# విద్యుత్ షాక్... వ్యక్తి మృతి

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ మండలం ఎర్రావులపాడు గ్రామంలో బుధవారం ఉదయం పదిగంటల సమయంలో పరిక గోపయ్య(47) విద్యుతాఘాతానికి గురై మరణించాడు. కూలి పని గోపయ్యను ఎర్రావులపాడు గ్రామానికి చెందిన నామ అరుణ్ అనే వ్యక్తి తన పొలంలో విద్యుత్ మోటరు పనిచేయడం లేదని తీసుకు వెళ్లడం వలన ట్రాన్స్ఫార్మర్ దగ్గర ఫీజులు వేసే క్రమంలో గోపయ్య విద్యుతాఘాతానికి గురి కావడంతో మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించగా డాక్టర్ పరిశీలించి మరణించినాడని తెలిపారు. మృతుని భార్య పరికే రఘునాథ ఇచ్చిన దరఖాస్తు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్ఐ పి.లోకేష్ కుమార్ తెలిపారు. మృతునికి ఒక కొడుకు సాకేత్, కుమార్తె స్వరూప కలరన్నారు. మృతదేహానికి పోస్టు మార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు.



# ప్రజా అవసరాలకు వినియోగించిన పార్కులలో అక్రమ నిర్మాణాలు



## బౌరంపేట్ లహరి లేఔట్‌లో పార్కులను కాపాడండి..

## దుండిగల్ పురపాలక పరది బోరంపేట్ గ్రామంలో లహరి లేఔట్ లో 6 పార్క్ స్థలాల్లో అక్రమ నిర్మాణాలు..

## వెంటనే తొలగించి పార్క్ స్థలాలు కాపాడి ప్రజా అవసరాలకు వినియోగించాలని. కమిషనర్‌కు వినతిపత్రం అందజేత బిజెపి నాయకులు..

**మేడ్చల్, అక్టోబర్ 16 అక్షిత బ్యూరో :**

బౌరంపేట్ లహరి లేఔట్ లో పార్కులను కాపాడాలని..దుండిగల్ మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణ రావు కు ఆధారాల తో సహా ఫిర్యాదు చేయడం జరిగింది. అన్నారు.ఆకుల సతీష్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేనెంబర్ 541,542, 543, 544, 545, 546, 547, 548,549,560,561 లహరి గ్రీన్ పార్క్ లేఅవుట్, బౌరంపేట దుండిగల్ మండల్ లో పార్కులు ఓపెన్ స్పేస్ ల ఆక్రమణ అక్రమా అనుమతులు మరియు నిర్మాణాలు తక్షణమే కూల్చివేసి పార్కులను.ఓపెన్ స్థలాలను కొందరు వ్యక్తులు ఆక్రమించుకోవడం కాకుండా తప్పుడు డాక్యుమెంట్లను సృష్టించుకుని ఆక్రమ అనుమతులు మరియు అనుమతులు లేకుండా 5 పార్క్ ప్రదేశాలలో అక్రమ భవన నిర్మాణాలు జరుగుతున్నాయి. దానిలో ప్రధానంగా క్రీక్ స్కూల్ వద్ద రెండు పార్కులు ఆక్రమించుకొని ఆక్రమ షెడ్ల నిర్మాణమే కాకుండా ఒక భారీ భవన నిర్మాణం జరుగుతుంది, మరియు మరొక సైడు వి ఎన్ ఆర్ కాలేజ్ హాస్టల్ వారు ఆక్రమించుకొని దర్జాగా కాంపౌండ్ వాల్ కట్టుకొని హాస్టల్ అవసరాలకు వినియోగించుకుంటున్నారు మరియు కత్వా చెరువు సైడు మరొక పార్క్ స్థలంలో రెండు భారీ భవన నిర్మాణాలు జరుగుతున్నాయి. అంతేకాకుండా లహరి గ్రీన్ పార్క్ ఎంట్రన్స్ వద్ద పార్క్ కామన్ ప్లేస్ నందు భారీ అక్రమ నిర్మాణం జరుగుతుంది, ఈ విధంగా లారీ గ్రీన్ పార్క్ కాలనీ నందు ఐదు నుంచి పది ఎకరాల వరకు పార్కు మరియు ఓపెన్ స్పైసెస్ స్థలాలు కాలనీ ప్రజలకు చెందాల్సి ఉంటుంది, కానీ కొందరు అక్రమార్కులు తప్పుడు పత్రాలు సృష్టించుకుని అక్రమ అనుమతులు పార్కు స్థలంలో పొంది నిర్మాణాలు జరుగుతున్న కూడా దుండిగల్ మున్సిపల్ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు. అంతేకాకుండా వీఎన్నార్ కాలేజ్ వి.ఎన్.ఆర్ హాస్టల్ విద్యార్థులు హాస్టల్ భవనం ఆనుకొని పార్క్ స్థలాన్ని(2500 గజాలు) దర్జా కబ్జా పెట్టుకుని అనుభవిస్తున్న మున్సిపల్ అధికారులు ఎందుకు చర్య తీసుకోవడం లేదు. ఈ విధంగా 40 కోట్ల విలువ చేసే పార్క్ స్థలాలు స్థానికంగా ఉన్న ప్రజాప్రతినిధుల సహకారంతో ఆక్రమణ అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని మీకు తెలియజేస్తున్నాను, కావున తక్షణమే లారీ గ్రీన్ పార్క్ లేఔట్ నందు పార్కు మరియు ఓపెన్ స్పైసెస్ స్థలాలను తక్షణమే క్షేత్రస్థాయిలో పరిశీలించి, వచ్చిన నివేదిక ఆధారంగా అక్రమ నిర్మాణాలను తక్షణమే కూల్చివేయాలని, పార్కులను కబ్జా చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని,పార్కులను పునరుద్ధరించి లహరి గ్రీన్ పార్క్ కాలనీ ప్రజల అవసరాల కోసం వినియోగించాలని డిమాండ్ చేశారు.





# ఎంసిఎచ్ హాస్పిటల్ మెడికల్ కాలేజ్ సిబ్బంది పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి...

## వేతనాలు చెల్లించని కాంట్రాక్టర్ ను బ్లాక్ లిస్టులో పెట్టాలి

## సిఐటియు జిల్లా అధ్యక్షులు రాపర్తి రాజు...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా కేంద్రంలోని ఎంసిఎచ్ హాస్పిటల్ మెడికల్ కాలేజీ సిబ్బందికి ఏడు నెలల నుండి వేతనాలు ఇవ్వలేదని వారికి వెంటనే వేతనాలు చెల్లించాలని వేతనాలు సక్రమంగా చెల్లించని ఆల్ గ్లోబల్ సర్వీస్ కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని కాంట్రాక్టర్ ను బ్లాక్ లిస్టులో పెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. వివిధ డిమాండ్లతో కూడిన వినతపత్రాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష గారికి అందజేయడం జరిగింది వారం రోజులలో పెండింగ్ వేతనాలు చెల్లించని పక్షంలో సంబంధిత కాంట్రాక్టర్ పైన చర్యలు తీసుకుంటామని, కాంట్రాక్టర్ ను బ్లాక్ లిస్టులో పెడతామని కలెక్టర్ గారు హామీ ఇచ్చినట్లు సిఐటియు జిల్లా అధ్యక్షులు రాపర్తి రాజు తెలిపారు.కలెక్టర్ కార్యాలయ ఎదుట జరిగిన ధర్నా కార్యక్రమంను ఉద్దేశించి ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా అధ్యక్షులు రాపర్తి రాజు మాట్లాడుతూ... వైద్య సేవలో భాగంగా వేలాది మందికి సేవలు అందిస్తున్న ఎంసిఎచ్ హాస్పిటల్స్ సిబ్బంది మెడికల్ కాలేజ్ సిబ్బందికి ఆల్ గ్లోబల్ సర్వీస్ కాంట్రాక్టర్ నుండి నెల నెల వేతనాలు సక్రమంగా అందడం లేదని మండి పడ్డారు ఏడు నెలల నుండి వేతనాలు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సంబంధిత కాంట్రాక్టర్ ను బ్లాక్ లిస్టులో పెట్టాలని డిమాండ్ చేశారు ఏడు నెలల పెండింగ్ వేతనాలను వారం రోజులలో చెల్లించాలని అన్నారు పీఎఫ్ ఈఎస్ఐ ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని కోరారు ఏడు నెలల నుండి కనీసం యూనిఫామ్ కూడా ఇవ్వలేదని తీవ్రంగా విమర్శించారు సిబ్బందికి యూనిఫామ్ మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు ఎంసిఎచ్ హాస్పిటల్



మెడికల్ కాలేజ్ సిబ్బంది సమస్యలను వారం రోజులలో పరిష్కరించకపోతే నిరావధిక సమ్మె చేపట్టగా తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంసిఎచ్ హాస్పిటల్ మెడికల్ కాలేజ్ సిబ్బంది రేష్మ రామ్, దయాకర్, రఘు, గోపాల్, సంపత్, భారతి, సిద్దులు, కర్ణాకర్, అజయ్, యాదగిరి, గణేష్, రాము, ప్రశాంత్, శ్రీనాథ్, క్రాంతి, కళ్యాణి, రజిత, అఖిల, నాగమణి, అనిత, సందీప్, దేవేంద్ర, సుగుణమ్మ, పాల్గొన్నారు.



# ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలనలో వార్డు ఆఫీసర్ల పాత్ర కీలకం

**వరంగల్, అక్షిత బ్యూరో:**

ఎల్ ఆర్ ఎస్ (ల్యాండ్ రెగ్యులేషన్ స్కీమ్)దరఖాస్తుల పరిశీలన లో వార్డు ఆఫీసర్ల పాత్ర కీలకం అని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. బుధవారం వార్డు ఆఫీసర్ లతో ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మేయర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ పరిధిలోని 66 డివిజన్ లకు చెందిన వార్డు అధికారులు క్షేత్ర స్థాయి లో ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులను నిష్పక్షపాతంగా పారదర్శకం గా పరిశీలన జరపాలని, ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ 12 బృందాలచే కొనసాగుతున్నప్పటికిని అనుకున్న స్థాయిలో నిర్వహణ జరగనందున, ప్రభుత్వ ఆదేశాల మేరకు దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయడానికి వార్డు అధికారులను ఇందులో భాగస్వామ్యులను చేయడం జరుగుతున్నదని అన్నారు. గ్రేటర్ నగర పరిధిలో సుమారు 80 వేల ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు పరిశీలన జరపాల్సి ఉందని ఇందుకోసం ఒక్కో వార్డు అధికారి సుమారు 1400 దరఖాస్తులను వెరిఫికేషన్ చేయాలని, పరిశీలన వేగవంతంగా జరిగేలా నిత్యం పర్యవేక్షించుటకు పర్యవేక్షణ అధికారులను నియమిస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తు దారులు అధికారులకు సహకరించి పరిశీలన సందర్భం లో సూచించిన ధృవ పత్రాలను అందజేయాలని మేయర్ తెలిపారు. అంతకు ముందు బల్దియా కౌన్సిల్ హాల్ లో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో వార్డు అధికారులకు దరఖాస్తుల పరిశీలన విధానాన్ని టౌన్ ప్లానింగ్ అధికారులు దృశ్య మాధ్యమం ద్వారా సంపూర్ణంగా వివరించి వార్డ్ ఆఫీసర్లు లేవనెత్తిన అనుమానాలను నివృత్తి చేశారు. ఇట్టి కార్యక్రమంలో అదనపు కమిషనర్ రాజేందర్ రెడ్డి, సెక్రెటరీ విజయ లక్ష్మి, ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, టీపీఎస్ లు ఏర్షాద్, శ్రీకాంత్ ,వార్డ్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ కమిటీలను గ్రామ సభల ద్వారా నియమించాలి

**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

ఇందిరమ్మ కమిటీలను గ్రామ సభలు నిర్వహించి అందరి సమక్షంలో అధికారికంగా ఎన్నుకోవాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి అన్నారు.ఎక్కడో కూర్చొని ఒక పార్టీకి చెందిన వారిచే నామమాత్రంగా చేస్తున్నారని అలా చేస్తే ప్రజల మద్దతు ఉండదని పార్టీ పరంగా నిరసన కార్యక్రమాలు చేపడుతామని ఆయన అన్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా అధికారులు గ్రామాలలో కి వచ్చి గ్రామ సభ ఏర్పాటు చేసి వాటి ద్వారా వచ్చిన కమిటీలను మాత్రమే ప్రతిపదించాలని పార్టీల తరఫున ఏకపక్షముగా ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేయవద్దని బుధవారం రోజు స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్ కు బిఆర్ఎస్ నాయకులతో కలిసి వినతి పత్రాన్ని అందించారు.



ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, బొద్దు రంగయ్య, బద్రు నాయక్, అనిరెడ్డి యాకుబ్ రెడ్డి, చిన్నల యాకయ్య, చిన్నల ఉప్పలయ్య, తోట నర్సింగం, చందు రామ్, చందు సతీష్, మండల శ్రీధర్, గూబ అశోక్, ఉబ్బని సింహాద్రి, పిరని వెంకన్న, దాసరి శ్రీనివాస్, కొమ్ము రాజు, బాలు నాయక్, ఐత రవి, పిరని రవీందర్, నేతవత్ శ్రీనివాస్, ఉబ్బని మధు, ఐత జంపి, ఎండీ బషీర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జన సేవా సమితి ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం

**సూర్యాపేట అక్షిత బ్యూరో**



సమగ్ర కుల గణన వెంటనే చేయాలని జన సేవా సమితి సంఘం ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం సూర్యాపేట జిల్లా కేంద్రం 60 ఫీట్ల రోడ్ లో శ్రీనిధి జూనియర్ కళాశాలలో తగుళ్ళ జనార్ధన్ యాదవ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ పూర రామూర్తి పాల్గొని మాట్లాడారు. సమగ్ర కుల గణన వెంటనే చేయాలని, బీసీ కమిషన్ వెంటనే విధివిధానాలు మీడియా ద్వారా విడుదల చేయాలని అన్నారు. బహుజనుల సమస్యలు రోజు రోజు అధికమైపోతున్నాయి ఇవి తగ్గాలంటే గ్రామాలలో ఉన్న బెల్ట్ షాపులను వెంటనే బంద్ చేయించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ డబ్ల్యూఎస్ ద్వారా ఎస్సీ, ఎస్టి, బిసి, ఓసి లలో ఉన్న పేదలకు అన్యాయం జరుగుతుంది, ఈ అన్యాయం జరగకుండా ఉండాలంటే ఈడబ్ల్యూఎస్ ను రద్దు చేయాలని అన్నారు. సమగ్ర కుల గణన జరిగిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు జరగాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. సభాధ్యక్షులు మాట్లాడుతూ సమగ్ర కుల గణన న్యాయబద్ధంగా జరగాలి, త్వరగా జరగాలి అన్నారు. బహుజనులు చైతన్యవంతులు, రానున్న రోజుల్లో మనమే రాజ్యాలను పరిపాలించేది ఉంటది కనుక రాజ్య విద్యలు నేర్చుకోవాలని బహుజనులకు పిలుపునిచ్చారు. త్వరలో సూర్యాపేట జిల్లా కేంద్రం నుండి బహుజన మహా సభను లక్ష మందితో ఏర్పాటు చేయబోతున్నామని, ఈ జరగబోయే సభకు బహుజనులు తండోపతండాలుగా కదిలి వచ్చి విజయవంతం చేసి మన చైతన్యాన్ని మన మేధస్సును ఈ అగ్రవర్ణాలకు తెలియజేయాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.ఈ యొక్క కార్యక్రమంలో ధరావత్ నాగేందర్ నాయక్ లంబాడ హక్కుల పోరాట సమితి సూర్యాపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ ఉద్యమకారులు గుండాల సందీప్, విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షులు బొమ్మగాని వినయ్ గౌడ్, యాదవ ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు వీరన్న యాదవ్, జిల్లా అధ్యక్షులు చామకూరి మహేందర్ రాష్ట్ర అధికార ప్రతినిధి పచ్చిపాల ఎల్లేష్, బీసీ విద్యార్థి సంఘం పెన్ పహాడ్ మండల అధ్యక్షులు దుబాని మల్లేష్, నాగరాజ్ నాగు, రవి, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ సమేతంగా మేడారంలో పూజలు నిర్వహించిన మంత్రి కొండా సురేఖ

**వరంగల్, అక్షిత బ్యూరో:**



ములుగు జిల్లాలో కొలువైన వనదేవతలు సమ్మక్క సారక్కలను అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ బుధవారం దర్శించుకున్నారు. మంత్రి కొండా సురేఖ-కొండా మురళీధర్ రావు దంపతులతో పాటు వారి కూతురు సుస్మిత పటేల్, అల్లుడు అభిలాష్, మనవడు శ్రీయాన్ష్ మురళీకృష్ణతో కలిసి అమ్మవార్లను దర్శించుకుని, నిలువెత్తు బంగారం సమర్పించారు. తమ మనవడి తలనీలాలు సమర్పించిన అనంతరం సమ్మక్క సారక్కల గద్దెల వద్ద మొక్కులు చెల్లించుకున్నారు. సమ్మక్క పూజారులు మంత్రికి అమ్మవార్ల చీరె, పసుపు కుంకుమలను అందించారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ, సమ్మక్క సారక్క జాతరను జాతీయ పండుగగా గుర్తించే దాకా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టు వదలదని మంత్రి సురేఖ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన జాతరను దిగ్విజయవంతంగా చేపట్టిందని గుర్తు చేశారు. దేవాదాయ శాఖ తరఫున మంత్రిగా తాను, గిరిజన బిడ్డ, మంత్రి సీతక్క సమ్మక్క సారక్క జాతర ప్రాంత అభివృద్ధి కోసం, సౌకర్యాల కల్పన కోసం కృషి చేస్తున్నామని మంత్రి సురేఖ తెలిపారు. తమ కులదైవమైన సమ్మక్క సారక్కలను ప్రతియేడు దర్శించుకోవడం ఆనవాయితీగా కొనసాగుతున్నదమని మంత్రి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రం ప్రగతి బాటలో పయనించాలనీ, రాష్ట్ర ఆర్థిక కష్టాలు గట్టెక్కాలనీ మంత్రి సురేఖ ప్రార్థించారు. రాష్ట్ర ప్రదాత అయిత సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ఆశయాల సాధనకు వనదేవతలు శక్తిసామర్థ్యాలను ప్రసాదించాలని మంత్రి సురేఖ ఆకాంక్షించారు మంత్రి వెంట స్థానిక నాయకులు అధికారులు మేడారం పూజారులు పాల్గొన్నారు.

# బిజెపి గెలుపు దిశగా కంకణ బద్ధులై పని చేయాలి

**నాంపల్లి, అక్షిత న్యూస్:**

మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ నాంపల్లి మండల అధ్యక్షులు దాచేపల్లి నర్సింహా అధ్యక్షతన బుధవారం బిజెపి సభ్యత్వ నమోదు సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డా"గంగిడి మనోహర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ప్రతి ఒక్క బిజెపి కార్యకర్త కంకణ బద్ధులై సభ్యత్వం చేయించాలని కేంద్ర ప్రభుత్వ పథకాలని ప్రతి ఇంటికి గ్రామ గ్రామాన తీసుకెళ్లాలి అని యువతను మహిళలని అధిక సంఖ్యలో సభ్యత్వం చేయించాలని నాయకులకి సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలలో అధికార పార్టీ ఆగడాలను ఎండ కడుతూ బిజెపి గెలుపు దిశగా పని చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏరెడ్ల శ్రీనివాస్ రెడ్డి, పోగుల వెంకట్ రెడ్డి, చిరు మామిళ్ల గిరిబాబు, మంటి పల్లి శ్రీశైలం, బి జె వై ఎం మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్, బొంత వెంకటయ్య, చల్ల మల్ల కాంతారెడ్డి, ఈశ్వర్, శ్రీకాంత్, నర్సిరెడ్డి, చంద్ర శేఖర్, కిషన్, మల్లయ్య, లక్ష్మయ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.